/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
మంగళవారం
12-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 249
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, మంగళవారం, తిథి : త్రయోదశి మ.02.21 వరకు, నక్షత్రం: ఆశ్లేష, మ:11.01 వరకు, వర్జ్యం: మ.12.31-02.19 వరకు, దుర్ముహూర్తం: మ.08.33-09.22 వరకు, రాహుకాలం: మ.03.15-04.46 వరకు



ఇరు దేశాల భాగస్వామ్యం..

## ప్రపంచానికి ఎంతో కీలకం

అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ ఒకటి

ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

పశ్చిమాసియాతోపాటు ప్రపంచ స్థిరత్వానికి ఎంతో కీలకం

యావత్ ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుంది

సౌదీ యువరాజుతో భేటీలో మోడీ

వివరాలు.. 2లో

## జీ20 నిర్వహణ అద్భుతం

భారత్‌పై జీ20 నేతల ప్రశంసలు

సదస్సుపై సభ్య దేశాల నేతలు హర్షం

2

## ఆగని మృత్యుఘోష..

మొరాకో దుర్ఘటనలో 2,500 మందిపైగా మృతి

శిథిలాల కింద ఇంకా అనేకమంది

కొనసాగుతున్న సహాయక చర్యలు

భూకంపం ధాటికి నిరాశ్రయులైన వేలాదిమంది

2






## భారత్ దూకుడు..

త్వరలో 'సముద్రయాన్'..

మత్స్య-6000 జలాంతర్గామి ఫొటోలు విడుదల చేసిన కేంద్రమంత్రి

వివరాలు.. 2లో



# తీర్పు వాయిదా

### టెన్షన్.. టెన్షన్..!

టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హౌస్ రిమాండ్‌పై ఏసీబీ కోర్టు తీర్పు వాయిదా పడింది. కస్టడీ పిటిషన్‌పై తీర్పును నేటికి వాయిదా వేస్తున్నట్లు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. సోమవారం ఉదయం నుంచి వాడివేడిగా ఇరువర్గాల వాదనలు జరిగాయి. సాయంత్రం 4:30 గంటలకు తీర్పు వస్తుందని కూడా ప్రకటించారు కానీ.. చివరి నిమిషంలో మళ్లీ ఇరువర్గాల నుంచి వాదనలను వినాల్సి వచ్చింది. దీంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు. కోర్టు తీర్పుపై నేటి వరకూ సస్పెన్షన్ కొనసాగనుంది..

చంద్రబాబు కేసుపై ఏసీబీ కోర్టులో వాడివేడిగా వాదనలు..

చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

నేడు ఆర్డర్స్ జారీ చేస్తామన్న విజయవాడ ఏసీబీ కోర్టు

హౌస్ రిమాండ్ పిటిషన్‌పై సుదీర్ఘంగా సాగిన వాదనలు

చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు ఇవ్వాలి: లూథ్రా

సీఆర్పీసీలో హౌస్ అరెస్ట్ అనేదే లేదు: పొన్నవోలు



పూర్తి వివరాలు.. 2లో

### చంద్రబాబుకు ప్రాణహాని ఉంది

జైల్లో పెట్టడం సరికాదు

జైలు సేఫ్ కాదు: సిద్దార్థ లూథ్రా

### బాబుకు ఇల్లు కన్నా జైలే సేఫ్

పొన్నవోలు సుధాకర్ రెడ్డి



వివరాలు.. స్పోర్ట్స్‌లో..

## పాక్‌పై భారత్ ఘన విజయం

ఆసియా కప్ సూపర్ 4 మ్యాచ్‌లో దాయాది పాకిస్థాన్‌పై బంపర్ విక్టరీ కొట్టింది..

అసలే కొండంత లక్ష్యం.. సాధించాల్సిన రన్‌రేటు 6 పైనే. కానీ, 357 పరుగుల భారీ ఛేదనలో పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేశారు. బుమ్రా ప్రత్యర్థికి ఆదిలోనే షాక్ ఇచ్చాడు. ఐదో ఓవర్లో ఓపెనర్ ఇమాముల్ హక్(9)ను బుమ్రా ఔట్ చేశాడు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా పాక్ కెప్టెన్ బాబర్ ఆజాం(10)ను బౌల్ చేశాడు. వర్షం తగ్గాక ఆట మొదలైన తొలి ఓవర్లోనే మహమ్మద్ రిజ్వాన్(2)ను శార్దూల్ ఠాకూర్ పెవిలియన్ పంపాడు. దాంతో, 47 రన్స్ వద్ద పాక్ మూడో వికెట్ పడింది. అక్కడితో కుల్దీప్ యాదవ్ మ్యాజిక్ మొదలైంది.



## బీజేపీ ఓ విషసర్పం..

ఆ విషసర్పాలకు ఆశ్రయం కల్పించే చెత్తలా తయారైంది

వెళ్లగొట్టాలంటే ముందు ఆ పార్టీ పని పట్టాలి!

తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ విమర్శలు

**చెన్నై, సెప్టెంబర్ 11 :** సనాతన ధర్మంపై డీఎంకే, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తాజాగా భారతీయ జనతా పార్టీని తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ ..మిగతా 2లో



## ప్రతీకారం పనికి రాదు!

తప్పు జరిగితే విచారణ చేయండి

ఇది రాజకీయ కక్షసాధింపు

చంద్రబాబు అరెస్ట్‌పై మమత కీలక వ్యాఖ్యలు

**కోల్‌కత్తా, సెప్టెంబర్ 11 :** తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తప్పుపట్టారు. చంద్రబాబు అరెస్టు కక్ష సాధింపులా కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఏదైనా తప్పు జరిగితే విచారణ ..మిగతా 2లో

## నేడు ఢిల్లీకి సీఎం జగన్



తాజా పరిణామాలతో ఆసక్తి రేపుతున్న పర్యటన

**అమరావతి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 13, 14 తేదీల్లో ఢిల్లీ వెళ్లనున్న జగన్‌మోహన్ రెడ్డి.. ప్రధాని మోడీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సమావేశం అవుతారని సమాచారం. చంద్రబాబు అరెస్ట్, జమిలీ ఎన్నికల కసరత్తు వేళ... సీఎం జగన్ ఢిల్లీ పర్యటన ఆసక్తి రేపుతోంది. ఏపీలో ఇప్పటికే రాజకీయం వేడెక్కింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబును అరెస్టు చేసి... రిమాండ్‌కు కూడా పంపారు. చంద్రబాబు అరెస్ట్ అక్రమమని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గవర్నర్ అనుమతి కూడా తీసుకోలేదని మండిపడుతున్నారు. మరోవైపు... చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ ఎంపీలు ఇప్పటికే రాష్ట్రపతికి, ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి ..మిగతా 2లో

## బాబుకు ఇదే చివరి ఏడాది




24 నుంచి రాజకీయాలలో ఇక కనిపించరు

చంద్రబాబు ఖైదీ నెంబర్ 7691..

ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన బాబు

చంద్రబాబుపై విజయసాయిరెడ్డి ఆసక్తికర ట్వీట్

**అమరావతి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చంద్రబాబుని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. చంద్రబాబును విమర్శించడంలో ఎప్పుడు ముందు వరుసలో ఉండే విజయసాయిరెడ్డి చంద్రబాబు ఇంకా రాజకీయ యవనికపై కనిపించరు అంటూ పోస్ట్ పెట్టారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబు నాయుడుకు ఖైదీ నెంబర్ 7691 కేటాయించడంతో ..మిగతా 2లో

## జగన్ కుట్రలతో బాబు జైలుకు..

14 ఏళ్లపాటు నిజాయితీ ముఖ్యమంత్రిగా పనిచేశారు

కావాలనే రాజకీయ లబ్దికోసం జైలుకు పంపించారు

మాజీ మంత్రి అచ్చెన్నాయుడు

గవర్నర్‌కి వినతి పత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

వివరాలు.. 2లో



## అవినాష్ రెడ్డి బెయిల్‌పై సుప్రీం తీర్పు వాయిదా

వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డి



**అమరావతి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** ఏపీలో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించిన ఆయన సోదరి సునీతారెడ్డి తాత్కాలికంగా ..మిగతా 2లో

### మంచిమాట

ఎంత సముద్రం ప్రక్కనే ఇల్లున్నా, ఇంట్లో మంచి నీళ్లు అయిపోతే, బిందెలు పట్టుకొని సముద్రం వద్దకు వెళ్ళము కదా ! అలాగే చుట్టూతా ఎన్ని బంధాలు ఉన్నా, సంతోషాన్ని, బాధను, మనల్ని అర్థం చేసుకున్న వాళ్ళ దగ్గర మాత్రమే పంచుకోగలుగుతాము

శుభోదయం

## బీజేపీ ఓ 'విషసర్పం'..

(మొదటిపేజీ తరువాయి)

విషసర్పంతో పోల్చారు. ఆ పామును బయటకు వెళ్లగొట్టాలంటే ముందు అన్నాడీఎంకే పని పట్టాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం నిర్మూలించాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్.. తాజాగా భారతీయ జనతా పార్టీని ఓ విషసర్పంగా అభివర్ణించారు. తమిళనాడులో ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీ.. ఆ విష సర్పాలకు ఆశ్రయం కల్పించే చెత్తలా తయారైందని మండిపడ్డారు. పాము ఇంట్లోకి ప్రవేశిస్తే దాన్ని బయటకు వెళ్లగొడితే సరిపోదనీ.. అది మీ ఇంటి పరిసరాల్లోని చెత్తలో దాక్కుని అదను చూసి మళ్లీ ఇంట్లోకే వస్తుందన్నారు. ఆ చెత్తను తొలగించినప్పుడే ఆ పాము అక్కడి నుంచి వెళ్లిపోతుందని చెప్పారు. అలాగే అన్నాడీఎంకేను నిర్మూలించినప్పుడే బీజేపీ అనే విషసర్పం వెళ్లిపోతుందన్నారు. నేను మారణహోమం సృష్టించాలని అనుకుంటున్నట్లు బీజేపీ చెబుతుందన్న ఉదయనిధి.. నిజమైన మారణహోమం బీజేపీ పాలిత మణిపుర్లోనే జరుగుతుందన్నారు. స్వాంతంత్ర్య సమరయోధుడు ఇమ్మాన్యుయేల్ శేఖరన్ వర్థంతి సందర్భంగా.. ఆయనకు గుర్తుగా రామనాథపురం జిల్లాలోని పరమకుడి వద్ద స్మారక చిహ్నం నిర్మిస్తామని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం మూడు కోట్ల రూపాయలతో ఈ పనులు పూర్తి చేయనున్నట్లు వెల్లడించింది. కాగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సోమవారం మధ్యాహ్నం పరమ కుడికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్టాలిన్ అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు.

**ఉదయనిధి స్టాలిన్ వివాదస్పద వ్యాఖ్యలు..**

కొద్ది రోజుల క్రితం.. తమిళనాడు క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టించాయి. సనాతన ధర్మాన్ని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలను బ్రాహ్మణ, హిందూ సంఘాలతోపాటు భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకించాయి. చెన్నైలో జరిగిన తమిళనాడు ప్రగతిశీల రచయితలు, కళాకారుల సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయనిధి సనాతన ధర్మాన్ని వ్యతిరేకించటం కాకుండా దాని నిర్మూలన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఇరు దేశాల భాగస్వామ్యం.. ప్రపంచానికి ఎంతో కీలకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 : భారత్, సౌదీ అరేబియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం.. పశ్చిమాసియాతోపాటు ప్రపంచ స్థిరత్వానికి ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాలు కొత్త అంశాలతో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నాయని చెప్పారు. భారత్‌కు అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా ఒకటని అన్నారు. ఆ దేశ యువరాజు, ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో మోడీ, మహ్మద్ బిన్ సల్మాన్‌లు.. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. ఇరుదేశాల సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక మార్గాలు అన్వేషించామని మోడీ తెలిపారు. మరోవైపు, భారత్‌లో పర్యటించడం సంతోషంగా ఉందని సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ తెలిపారు. జీ20 సదస్సును నిర్వహించినందుకు భారత్‌ను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సు వల్ల యావత్ ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల గొప్ప భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు. అయితే మోడీతో ద్వైపాక్షిక చర్చలకు ముందు సౌదీ యువరాజుకు రాష్ట్రపతి భవన్ వెలుపల లాంఛనప్రాయ స్వాగతం లభించింది. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా కీలక దేశంగా ఉంది. గత కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ, భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్-సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని 2019లో ప్రకటించారు. 2020 డిసెంబర్‌లో అప్పటి భారత చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఎంఎ నరవణె కూడా సౌదీ అరేబియాలో తొలిసారి పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల సైనిక ఉన్నతాధికారుల మధ్య రాకపోకలు సాగుతున్నాయి.

## ప్రతీకారం పనికి రాదు!

(మొదటిపేజీ తరువాయి)

జరపాలన్న దీదీ.. కక్షసాధింపు ధోరణి సరికాదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇది బూమ్‌రాంగ్ అవుతుందని తెలిపారు. ఐదేళ్ల తర్వాత విదేశీ పర్యటకు వెళ్తున్న సందర్భంగా.. పలు అంశాలపై దీదీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. 'ఐదేళ్ల తర్వాత విదేశాలకు వెళ్తున్నాను. విదేశాల నుంచి ఇదివరకు ఎన్నో ఆహ్వానాలు వచ్చినప్పటికీ ఇక్కడ అనుమతి ఇవ్వలేదు. ఢిల్లీ పోలీసులు మాకు శత్రువులు కాదు. కానీ, రాజకీయంగా ఆందోళనలకు పిలుపునిచ్చినందున అక్కడకు వెళ్లేందుకు అనుమతి లేదు. అయినప్పటికీ రాజ్‌ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పిస్తాం. బంగాల్‌లో అభిషేక్ బెనర్జీని కూడా కేంద్ర ప్రభుత్వం ఇలాగే వేధిస్తోంది. ఓ యువ నాయకుడిని అణచివేసేందుకు కేంద్రం ఈ తరహా చర్యలకు దిగుతోంది' అని మమతా బెనర్జీ ఆరోపించారు. బంగాల్‌కు ఎన్‌ఆర్‌ఈజీఏ నిధులను మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఢిల్లీలో ఆందోళన చేపట్టేందుకు తణమూల్ కాంగ్రెస్ సిద్ధమైంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌తో సహా మూడుచోట్ల అక్టోబర్ 2న ఆందోళనలు చేపట్టాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకుగాను ముఖ్యమంత్రి మమత.. దుబాయ్, స్పెయిన్‌లలో పర్యటించనున్నారు. మంగళవారం ఆమె విదేశీ ప్రయాణం మొదలుకానుంది.

# తీర్పు వాయిదా

విజయవాడ, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరపున ఏసీబీ కోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఒకటి.. హౌస్ కస్టడీ, మరొకటి బెయిల్ పిటిషన్. మొదట కస్టడీకి సంబంధించి విచారణ ప్రారంభమైంది. సీఐడీ తరఫున ఏజీ శ్రీరామ్, పొన్నవోలు సుధాకర్ రెడ్డి.. చంద్రబాబు తరపున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తున్నారు. హౌస్ కస్టడీ ఇవ్వాలని లూథ్రా వాదనలు వినిపిస్తున్నారు. ఆరోగ్యం, భద్రత దృష్టిలోకి తీసుకోవాలని లూథ్రా పిటిషన్‌లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు గత తీర్పులను లూథ్రా ఉదహరిస్తున్నారు. పరిణామాలను బట్టి హైకోర్టు వెళ్లే యోచనలో లూథ్రా టీమ్ ఉంది. మరోవైపు.. హౌస్ కస్టడీ పిటిషన్ తర్వాత బెయిల్ పిటిషన్‌పై కూడా విచారణ జరగనుంది. ఈ పిటిషన్‌ను టీడీపీ నేతలు కోర్టులో వేశారు. ఇదిలా ఉంటే.. తీర్పుకు ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏసీబీ కోర్టులో చంద్రబాబు తరపున లాయర్లు మరో పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసుకు సంబంధించి డాక్యుమెంట్ల పరిశీలనకు అనుమతివ్వాలని పిటిషన్లో పేర్కొన్నారు. సెక్షన్- 207 సీఆర్‌పీసీ కింద అనుమతివ్వాలని పిటిషన్లో బాబు లాయర్లు.. కోర్టును కోరారు. అయితే కోర్టు ఎలా రియాక్ట్ అవుతుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే హౌస్ కస్టడీ, బెయిల్‌పై రెండు పిటిషన్లు దాఖలు చేసింది. ఈ క్రమంలో మళ్లీ డాక్యుమెంట్ పరిశీలనకు పిటిషన్ వేయడంతో కోర్టు ఎలా స్పందిస్తుందో మరి. సోమవారం ఉదయం నుంచి కస్టడీ విషయమై వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత.. నిశితంగా పరిశీలించి న్యాయమూర్తి ఇలా తీర్పు వెలువరించారు. సీఐడీ తరఫున ఏజీ శ్రీరామ్, పొన్నవోలు సుధాకర్ రెడ్డి.. చంద్రబాబు తరపున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అంతేకాదు.. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత హౌస్ కస్టడీ ఎందుకివ్వాలి..? అని ఇదివరకటి హౌస్ కస్టడీ కేసులు ఏంటి..? అని న్యాయమూర్తి క్లారిఫికేషన్ కోరగా.. దీంతో మళ్లీ లూథ్రా, పొన్నవోలు ఇద్దరూ వాదనలు వినిపించాల్సి వచ్చింది. ఈ వాదనలతో తీర్పు మరింత ఆలస్యమైంది. సోమవారం ఏ సమయం అయినా సరే తీర్పు వస్తుందని అనుకున్నప్పటికీ ఆఖరికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయం నుంచి ఉత్కంఠ సాయంత్రం వరకూ కొనసాగింది. ఆఖరికి అది సస్పెన్స్‌గా మిగిలిపోయింది.

**ఇల్లు కన్నా జైలే సేఫ్ : పొన్నవోలు**

చంద్రబాబు హౌస్ కస్టడీని సీఐడీ వ్యతిరేకిస్తోంది. సీఆర్పీసీలో హౌస్ అరెస్ట్ అనేదే లేదు. చంద్రబాబు ఆరోగ్య కారణాలను పరిశీలించాలి. సెంట్రల్ జైలులో అన్ని విధాలా భద్రత ఉంది. చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారు. చంద్రబాబు భద్రతపై అన్ని చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం ఉన్న సెక్యూరిటీ కంటే అదనపు సెక్యూరిటీ పెట్టాం. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశాం. ఇంటికంటే రాజమండ్రి జైలే బెటర్ సేఫ్ ప్లేస్. చంద్రబాబు పూర్తి ఆరోగ్యం, పూర్తి భద్రత మధ్యే ఉన్నారు. రక్షణ విషయంలో చంద్రబాబుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. రాజమండ్రి జైలు చుట్టూ ప్రహరీతో చాలా పటిష్టంగా ఉంటుంది. ఇక పిటిషనర్ ఆరోగ్యం కోసం 24 7 వైద్యులు అక్కడే ఉంచారు. చంద్రబాబు ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ వైద్యులు వహిస్తారు అని సీఐడీ తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి, శ్రీరామ్, వివేకానంద కోర్టులో వాదించారు.

**శ్రేణుల్లో టెన్షన్**

మొత్తానికి చూస్తే.. ఏసీబీ కోర్టు తీర్పుపై మరోసారి టీడీపీ శ్రేణుల్లో టెన్షన్ మొదలైంది. అంతా మంచే జరగాలని టీడీపీ కార్యకర్తలు, వీరాభిమానులు ప్రార్ధనలు చేస్తున్నారు.

## చంద్రబాబుకు ప్రాణహాని ఉంది : సిద్దార్థ్ లూథ్రా

చంద్రబాబుకు జైలులో ప్రమాదం పొంచి ఉంది. చంద్రబాబు ఇప్పటివరకు ఎన్ఎస్జీ భద్రతలో ఉన్నారు. చంద్రబాబుకు జైలులో కల్పించిన భద్రతపై అనుమానం ఉంది. అందుకే చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు ఇవ్వండి. జైలులో కరుడుకట్టిన నేరగాళ్లు ఉంటారు. ప్రభుత్వం చంద్రబాబుకు సెక్యూరిటీ తగ్గించింది. సెక్యూరిటీపై హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ అమలులో ఉంది. చంద్రబాబుకు కేంద్రం హైసెక్యూరిటీ కల్పించింది. గౌతమ్ నవలకర్ కేసులో హౌస్ రిమాండ్ ఇవ్వవచ్చు అని సుప్రీం కోర్టు చెప్పిన తీర్పును ఉదహరించిన లూథ్రా. చంద్రబాబుకు ప్రాణహాని ఉందంటూ అడ్వకేట్ సిద్దార్థ్ లూథ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున అవినీతి నిరోధక శాఖ కోర్టులో వాదనలు వినిపించేందుకు వచ్చిన లూథ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు చంద్రబాబును జైల్లో ఉంచడం సరికాదన్నారు. సిద్దార్థ్ లూథ్రా మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో భాగంగా పై వ్యాఖ్యలు చేశారు. నేడు చంద్రబాబు హౌస్ అరెస్ట్ పిటిషన్ పై తమ వాదనలు వినిపిస్తామన్నారు. గతంలో వెస్ట్ బెంగాల్‌కు చెందిన మంత్రుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తామని వెల్లడించారు. సోమవారం చంద్రబాబు బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తున్నామని సిద్దార్థ్ లూథ్రా తెలిపారు.

## ఆగని మృత్యుఘోష..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): మొరాకోలో సంభవించిన భారీ భూకంపం ఒక్కసారిగా పరిస్థితుల్ని మార్చేసింది. ఈ దుర్ఘటనలో 2500 మందిపైగా మతి చెందడం కలకలం రేపుతోంది. శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకపోయారు. వారు బయటకు వస్తారన్న ఆశలు కూడా క్రమంగా కనుమరుగైపోతున్నాయి. ఇప్పటికే భూకంపం సంభవించి 48 గంటలు దాటింది. ఇప్పటికీ అక్కడ సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా.. కొండ ప్రాంతాల్లో, మారుమూల గ్రామాల్లో భూకంపం ధాటికి ఇళ్లు ధ్వంసమవ్వడంతో.. సహాయక బందాల కోసం అక్కడి బాధితులు ఎదురుచూడాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఇక భూకంపానికి కేంద్ర స్థానమైన అట్లాస్ పర్వతాలకు కేవలం ఒక కిలోమీటరు మత్రమే దూరంలో ఉన్న తిఖ్త్ అనే కుగ్రామం నేలమట్టమైపోవడంతో ఆందోళన నెలకొంది. ఇక్కడి శిథిలాల్లో వెలకితీత కోసం చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా కట్టుబట్టలతో మిగిలిపోయవడం దశ్యాలు అందరిని కలిచివేస్తున్నాయి. మరోవైపు మొరాకోలోని భూకంప బాధితులకు సహాయం చేసేందుకు విదేశీ సహాయక బందాలు రంగంలోకి దిగాయి. ఇప్పుడిప్పుడే ఆ దేశానికి చేరుకుంటున్నాయి. మరో విషయం ఏంటంటే ఇప్పటికే మొరాకో ప్రభుత్వం యూకే, యూఏఈ, ఫ్రాన్స్, ఖతర్, అమెరికా వంటి దేశాల నుంచి సహాయాన్ని అంగీకరించింది. అలాగే పొరుగున ఉన్నటువంటి స్పెయిన్‌కు చెందిన రెండు బందాల్లో 86 మంది నిపుణులు జాగీలాలతో మొరాకోకి చేరుకున్నారు. మరోవైపు యూకే నుంచి మరో 60 మంది సిబ్బంది, రెండు సైనిక రవాణా హెలికాప్టర్లు, వైద్య బందాలు కూడా బయలుదేరాయి. ఇక తమ దేశానికి సాయం ప్రకటించిన దేశాలకు మొరాకో రాజు మహమ్మద్ 6 ధన్యవాదాలు చెప్పారు. ఇదిలా ఉండగా మరో ఆందోళనకర విషయం నెలకొంది. ఇప్పటికే అట్లాస్ పర్వత ప్రాంతాలను వీడి చాలా మంది ప్రజలు ఇతర ప్రదేశాలకు వలస వెళ్లిపోతున్నారు. 120 ఏళ్లలో ఇప్పుడు వచ్చిన ఈ భారీ భూకంపం అక్కడి గ్రామాలను కుదిపేసింది. చాలావరకు ఇళ్లు నెలమట్టమైపోయాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే మౌల్య బ్రహిమ్ అనే గ్రామంలో 25 మంది మతి చెందారు. మరో ముగ్గురి ఆచూకి కనిపించడం లేదు. కఠిన అట్లాస్ పర్వత ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలకు చేరుకునేందుకు సహాయక బందాలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. అక్కడ కనీసం రోడ్లు కూడా లేవు. దీంతో ఇక చేసేదేమి ఆ ప్రాంత వాసులే తమ గ్రామాలను వీడి వలస వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉండగా భూకంపం ధాటికి కూలిన నిర్మాణాల శిథిలాలను వెలికి తీసేకొద్ది వందల సంఖ్యలో మతదేహాలు బయటపడటం కలకలం సష్టిస్తోంది. మరోవైపు సహాయక చర్యలు సైతం ముమ్మురంగా సాగుతున్నాయి.

## నేడు ఢిల్లీకి సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

అమిత్‌షాకు లేఖ రాశారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు పట్ల నియంతలా వ్యవహరించిందని.. పోలీసులు, సీఐడీ అధికారులు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని లేఖలో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబుపై కేసులు పెట్టి వేధిస్తున్నారని లేఖ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ ఎంపీలు ఫిర్యాదు చేశారు. మరోవైపు.. ఈనెల 18 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భావిస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు, యూసీసీ, మహిళా బిల్లులను ఆమోదం పొందేలా కేంద్రం ఎలాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్రం పక్షాలతో పాటుగా తటస్థంగా ఉన్న పార్టీల మద్దతు కోరుకుంటోంది. పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొందాలంటే లోక్‌సభలోని 543 స్థానాల్లో 67 శాతం మద్దతు దక్కాలి. దీంతో పాటుగా రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం దీనిని సమర్థించాలి. దీంతో పాటుగా దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు దీనికి ఆమోదముద్ర వేయాలి. లోక్‌సభలో బీజేపీకి 333 సీట్ల ఉన్నందున 61 శాతం మద్దతు ఉన్నట్టే. కానీ.. బిల్లు ఆమోదానికి మరో 5 శాతం ఓటింగ్ అవసరం. లోక్‌సభలో వైసీపీకి 22మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభలో చూసుకున్నా 38 శాతం ఎన్డీఏ కూటమికి మద్దతు ఉంది. అక్కడా వైసీపీ మద్దతు అవసరం. రాజ్యసభలో వైసీపీకి ఉన్న తొమ్మిది మంది సభ్యులు బిల్లుల ఆమోదానికి కీలకంగా మారారు. ఇక, బీజేపీ పది రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఈ బిల్లులు ఆమోదం పొందాంటే 14 రాష్ట్రాలు ఆమోదించాల్సి ఉంది. ఆ సమయంలోనూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం కీలకం కానుంది. పార్లమెంట్‌లో ఇప్పటివరకు ఎన్డీయే సర్కార్ తీసుకొచ్చిన బిల్లులకు వైఆర్ఎస్‌సీపీ మద్దతు ఇచ్చింది. వర్షాకాల సమావేశాల్లో ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు కూడా వైసీపీ అండగా నిలిచింది. అయితే.. ప్రత్యేక సమావేశాల్లో బీజేపీ సర్కార్ ప్రవేశపెట్టబోతున్న కీలక బిల్లులకు మద్దతు ఇచ్చే అంశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏంటి అన్నది ఆసక్తికరంగా మారింది. అటు.. చంద్రబాబు అరెస్ట్... ఇటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎన్డీయే సర్కార్ ప్రవేశపెట్టనున్న బిల్లుల మద్దతు... ఈ క్రమంలో సీఎం జగన్ ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో సీఎం జగన్ ఏయే అంశాలపై చర్చిస్తారన్న దానిపై.. రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## జగన్ కుట్రలతో బాబు జైలుకు..

అమరావతి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): సోమవారం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌ను కలిసిన టీడీపీ నాయకులు జగన్ ప్రభుత్వం మీద ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం పోర్టు గెస్ట్ హౌస్‌లో గవర్నర్‌ని తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రాష్ట్రంలో లోపించిన శాంతి భద్రతలపై గవర్నర్‌కు వివరించిన వినతి పత్రం అందజేసిన తెలుగుదేశం నేతలు. గవర్నర్‌తో భేటీ అయిన తరువాత టీడీపీకి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏ తప్పు చెయ్యలేదని, జగన్ ప్రభుత్వం కుట్రల కారణంగా ఆయన జైలుకు వెళ్లారని ఆరోపించారు. 14 ఏళ్లపాటు నిజాయితీ ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబును కావాలనే రాజకీయ లబ్దికోసం జైలుకు పంపించారని, ఆయన మీద పెట్టిన కేసులు నిలబడవని, కోర్టులో మాకు న్యాయం జరుగుతోందని అచ్చెన్నాయుడు అన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు ఏమైనా జరిగే అవకాశం ఉందని అచ్చెన్న అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు జైల్లో ఏదైనా జరిగితే అందుకు జగన్ ప్రభుత్వం పూర్తి భాధ్యత వహించాలని టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవప్ మెంట్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ చీఫ్ నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో విచారణ ఖైదీగా ఉన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబును ఏమైనా చేస్తారేమో అంటూ ఆ పార్టీ చెందిన సీనియర్ నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు నాయుడిని రిమాండ్ కు తరలించాలని ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు భారీ బందోబస్తుతో పోలీసులు చంద్రబాబు నాయుడిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు చంద్రబాబు వెళ్లిన తరువాత టీడీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని జగన్ ప్రభుత్వం కావాలనే రాజకీయ దురుద్దేశంతో చంద్రబాబు నాయుడిని జైలుకు పంపించారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం ఆంధ్రప్రదేశ్ బంద్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ బంద్‌కు మిశ్రమ స్పందన వస్తోంది.

## జీ20 నిర్వహణ అద్భుతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: ఢిల్లీలో జరిగిన 18వ జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుపై అన్ని దేశాలు సంతప్తి వ్యక్తం చేశాయి. ఉక్రెయిన్ అంశంపై భిన్న వైఖరులు కలిగి ఉన్న అమెరికా, రష్యా కూడా సదస్సు నిర్వహణ అద్భుతంగా జరిగిందని తెలిపాయి. జీ20లోని ప్రధాన భావన అయిన ఒకే భూమి,ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తుకు.. ఈ భాగస్వామ్యం కట్టుబడి ఉందని బైడెన్ అన్నారు. ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపిన బైడెన్.. స్థిర, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, నాణ్యమైన మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు, మెరుగైన భవిష్యత్తు సష్టించే విజన్‌కు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అధ్యక్షత వహించిన భారత్.. ప్రపంచ ఐక్యత కోసం తనవంతు కషి చేసిందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ అన్నారు. ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్న మేక్రాన్.. భారత దేశం తన సూత్రాలకు కట్టుబడి ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ సమయంలో శాంతి సందేశాలు అందించేందుకు ప్రయత్నించిందని తెలిపారు. అటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రతినిధిగా వచ్చిన ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్.. భారత్ అధ్యక్షతను కొనియాడారు. చరిత్రలో తొలిసారి జీ20 దేశాలను భారత్ నేతత్వం నిజంగా ఏకీకతం చేసిందని ప్రశంసించారు. డిక్లరేషన్‌లో రష్యా-ఉక్రెయన్ పేరాగ్రాఫ్‌ను మిగిలిన భాగం నుంచి విడదీయలేమన్న ఆయన.. దీనికి పశ్చిమదేశాలు అంగీరిస్తాయని ఊహించలేదన్నారు. భారత్ అధ్యక్షతన అన్ని దేశాలు సంయుక్త ప్రకటనను అంగీకరించడమనేది.. నిజంగా అర్థవంతమైన విజయమని జపాన్ ప్రధాని పుమియో కిషిద అన్నారు.

## భారత్ దూకుడు..

చెన్నై, సెప్టెంబర్ 11: 'చంద్రయాన్-3' విజయంతో ఊపుమీదున్న భారత్.. త్వరలో 'సముద్రయాన్'కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టులో కీలకమైన జలాంతర్గామి మత్స్య-6000 తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఆ సబ్ మెరైన్ ఫొటోలు, వీడియోలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. సముద్ర గర్భ అన్వేషణలో తోడ్పడే మానవ సహిత జలాంతర్గామి ఇదేనని చెప్పారు. ఈ నౌకను చెన్నైలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) అభివృద్ధి చేసింది. ఇది ప్రారంభమైతే భారతదేశ మొట్టమొదటి మానవ సహిత సముద్ర అన్వేషణ మిషన్‌గా దీనికి గుర్తింపు దక్కనుంది. ఆక్వానాట్లను ఆరు వేల మీటర్ల లోతు వరకు తీసుకెళ్లేందుకు గోళాకార నౌకను నిర్మించనున్నారు. తొలుత ఇది 500మీటర్ల లోతుకు మాత్రమే వెళ్లనున్నట్లు సమాచారం. ఈ మిషన్ కారణంగా సముద్ర గర్భంలోని పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని కేంద్రమంత్రి తెలిపారు.

తదుపరి ప్రయాణం.. 'సముద్రయాన్'. ఇది చెన్నైలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో నిర్మితమవుతున్న మత్స్య-6000 జలాంతర్గామి. భారత్ చేపడుతున్న తొలి మానవ సహిత డీప్ ఓషన్ మిషన్ సముద్రయాన్‌లో భాగంగా దీనిని రూపొందిస్తున్నారు. ఈ జలాంతర్గామిలో ముగ్గురు కూర్చొని 6 కిలోమీటర్ల సముద్రపు లోతుకు చేరుకోవచ్చు. దాంతో సముద్ర వనరులు, జీవ వైవిధ్యాన్ని అధ్యయనం చేయొచ్చు. ఈ వ్యవస్థ సముద్ర పర్యావరణానికి ఎలాంటి ముప్పు కలిగించదని పేర్కొంటూ కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. 'బ్లూ ఎకానమీ'ని ప్రోత్సహించడంలో భాగంగా భారత్ ఈ డీప్ ఓషన్ మిషన్‌ను చేపట్టింది. సముద్ర గర్భంలో అపారమైన ఖనిజ నిల్వలున్నాయి. అలాగే అరుదైన జీవజాలం అక్కడ నివసిస్తోంది. వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే ఆర్థికవృద్ధి, నూతన ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. జలాంతర్గామిలో కూర్చొని పరిశీలించిన కిరణ్ రిజిజుకు దాని విశేషాల గురించి నిపుణులు వివరించారు. 2026 నాటికి ఈ మిషన్ కార్యరూపం దాల్చే అవకాశం ఉందని గతంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో వెల్లడించారు.

## అవినాష్ రెడ్డి బెయిల్‌పై సుప్రీం తీర్పు వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

వెనక్కి తగ్గారు. ఆమె చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు.. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారణను వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డి సీబీఐ విచారణ జరుగుతున్న సమయంలోనే ముందస్తు బెయిల్ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ జరిపిన హైకోర్టు.. ఆయనకు మే 31న ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీన్ని సవాల్ చేస్తూ సునీతారెడ్డితో పాటు సీబీఐ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అవినాష్ రెడ్డి బెయిల్ పై ఉంటే సాక్ష్యుల్ని ప్రభావితం చేసే అవకాశం ఉందని ఇద్దరూ వాదించారు. అయితే ఇవాళ సుప్రీంకోర్టులో మరోసారి ఇదే కేసు విచారణ జరిగింది. ఇందులో సునీతారెడ్డి తరపున వాదనలు వినిపిస్తున్న లాయర్ సిద్ధార్థ్ లూథ్రా ఏపీలో చంద్రబాబు కేసుతో బిజీగా ఉండటంతో అందుబాటులో లేకుండా పోయారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపిన సునీతారెడ్డి.. కేసు విచారణ వాయిదా వేయాలని కోరారు. దీంతో ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు.. మూడు వారాలకు విచారణ వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడాన్ని సుప్రీంలో సీబీఐతో పాటు సునీతారెడ్డి సవాల్ చేసిన నేపథ్యంలో ఈ కేసును జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారిస్తోంది. సునీతారెడ్డి తరపు లాయర్ సిద్ధార్థ్ లూత్రా చంద్రబాబు కేసులో బిజీగా ఉన్న నేపథ్యంలో ఆయన అందుబాటులోకి వచ్చేందుకు సమయం పడుతుందని ఆమె భావించారు. దీంతో సుప్రీంకోర్టును విచారణ వాయిదా కోరారు.

## బాబుకు ఇదే చివరి ఏడాది

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెంబర్ పైన విజయసాయిరెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. 7+6+9+1= 23. చంద్రబాబు గారూ... అంటూ చంద్రబాబుకు 23 నెంబర్‌ను గుర్తు చేశారు. మీకు 2023 చివరి సంవత్సరం అంటూ చంద్రబాబుకు 23 కలిసిరాదని తేల్చేశారు. 24 నుంచి రాజకీయ యవనికపై ఇక కనిపించరు అంటూ సాయిరెడ్డి జోస్యం చెప్పారు. మీ మామగారు ఎంత మనోవేదన చెందారో ఇప్పుడు అర్థం అయ్యుంటుంది మీకు అంటూ ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన సందర్భాన్ని గుర్తు చేశారు. మొత్తంగా 23 నెంబర్ చంద్రబాబుకు బాగా కలిసి వచ్చిందని, అది చంద్రబాబు లక్కీ నెంబర్ అంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన పోస్ట్ పెట్టారు. చంద్రబాబు రాజకీయాలకు ఇక గుడ్ బై చెప్పవలసిందేనని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. కాగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అరెస్ట్ తర్వాత రాజకీయ పరిణామాలు శరవేగంగా మారాయి. చంద్రబాబు నాయుడును అరెస్ట్ చెయ్యటం, ఏసీబీ కోర్టు చంద్రబాబు నాయుడుకి 14 రోజుల రిమాండ్ విధించడం, చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండడం వెరసి ఏపీలో ఉత్కంఠభరిత పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలప్మెంట్ కేసులో 37వ నిందితుడిగా ఏపీ సిఐడి అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించడంతో ఏపీలోని వైసిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఇంత కాలానికి చంద్రబాబు పాపం పండిందని, ఎంతోమందిని ఏడిపించిన చంద్రబాబు ఇప్పుడు ఏడ్చే పరిస్థితి వచ్చిందని వైసీపీ మంత్రులు, నేతలు తీవ్రస్థాయిలో చంద్రబాబుపై విరుచుకుపడుతున్నారు.

## టీటీడీ కూడా తిరుపతి పారిశుధ్ద్యంలో భాగం కావాలని ప్రతిపాదన



తిరుపతి, సెప్టెంబర్ 11, మనం న్యూస్: పరిశుభ్రత/అభివృద్ధిపై తిరుపతి పౌర సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి విచ్చేసిన పెద్దలందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. పెద్దలు పారిశుధ్ధ్య నిర్వహణ లోపాలను చాలా చక్కగా వివరించారు. అయితే ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిల్ 1105 మంది సిబ్బందితోనే పనిచేస్తుంది. ఈ సిబ్బంది సరిపోవట్లేదు. అదనంగా మరో 1600 మందిని తీసుకుంటే తిరుపతి దేశంలోనే పరిశుభ్రత నగరంగా ఉంటుంది. ఇక నుంచి రోజు ఉదయం,సాయంత్రం రెండు పూటల డోర్ టూ డోర్ చెత్తను తీసుకువెళతారు. డ్రైనేజ్ కూడా రెండు సార్లు క్లీన్ చేస్తారు. ఇలా చేయడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను అరికట్టవచ్చు. మున్సిపల్ యాక్ట్ ప్రకారం రోడును ఉపయోగించే వారు పన్నులు కట్టాలి. మహాబలిపురం, కాణిపాకం వంటి క్షేత్రాల్లో పన్ను వసూలు చేస్తున్నారు. కానీ తిరుపతిలో ఇప్పటికప్పుడు రుసుము వసూలు చేస్తే ఇబ్బంది అవుతుంది. లోతుగా ఆలోచించాల్సిన విషయం ఇది. తిరుపతిలో టీటీడీకి సంబంధించిన ఎన్నో సత్రాలు, బిల్లింగ్లు ఉన్నాయి. కానీ టీటీడీ వాటికి ట్యాక్స్ కటడం లేదు. టీటీడీ ఆ ట్యాక్స్ కడితే మున్సిపల్ కౌన్సిల్కు చాలా ఆదాయం వస్తుంది. టీటీడీ కూడా పారిశుధ్ధ్యంలో భాగం కావాలని మున్సిపల్ కౌన్సిల్ తరపున అడుగుతున్నాం. లక్షల మంది తిరుపతికి వచ్చిన తర్వాతే తిరుమలకు వెళ్తారు. వారు వేసే చెత్తను క్లీన్ చేయడానికి మున్సిపల్ కార్మికులు ఉదయం రెండు గంటలకు పైగా కష్టపడతారు. పారిశుధ్ధ్య నిర్వహణం కోసం ఇప్పటికే బ్లూ ప్రింట్ రూపొందించాం. తిరుపతి ప్రజలకు ఉపయోగపడే విధంగా పారిశుధ్ధ్య నిర్వహణకు టీటీడీ ముందుకు రావాలని ప్రతిపాదన చేస్తున్నాం. ఈ ప్రతిపాదనకు టీటీడీ అంగీకరించాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో పెద్దలు లేవనెత్తిన అభిప్రాయాలను మున్సిపల్ కౌన్సిల్ తరపున గౌరవిస్తామని చెబుతున్నాను.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్సు సాధించిన ఎస్ఆర్ఎం ఫిజియోథెరపీ విద్యార్థులు




చిత్తూరు, సెప్టెంబర్ 11, మనం న్యూస్: చెన్నైలోని ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజీకి చెందిన ఫిజియోథెరపీ విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించారు. ఫిజియో రన్ 2023లో ఎక్కువ మంది విద్యార్థులు టార్చ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని, ఎక్కువ మంది ఫ్లేమ్ టార్చ్‌ను వెలిగించినందుకు రికార్డు లభించింది. దాదాపు 2350కి లో మీటర్ల పాటు 80మంది విద్యార్థులు టార్చ్ ను వెలిగించారు. ఈ రన్ హర్యానాలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రారంభించగా, కటాకులత్తూరులోని ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజీలో ముగించారు. ఋగుడ్ హెల్త్ - వెల్ బీయింగ్ఋ అనే నినాదంతో రన్ ప్రారంభమయ్యింది. మొదటగా టార్చ్ ను హర్యానా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ డాక్టర్ పరమజిత్ సింగ్ జస్వాల్ ఆగస్టు 30న వెలిగించారు. ఎస్ఆర్ఎం ప్రొ వైస్ చాన్స్ లర్ ఏ.రవికుమార్ మాట్లాడుతూ అనుకుంటే ఏదైనా సాధించ వచ్చునని విద్యార్థులు నిరూపించారని తెలిపారు. ఎస్ఆర్ఎం విద్యార్థులు మరెంతో మందికి స్ఫూర్తి కాగలరని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తాంబరం పోలీసు డిప్యూటీ కమిషనర్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గుడ్ హెల్త్ వెల్ బీయంగ్ నినాదంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ రన్ చేపట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. ఏ ప్రయాణంలో అయినా వైఫల్యాలు సాధారణమేనని, అయితే వాటిని అధిగమించి ముందుకెళితే విజయాలు సాధిస్తామని పిలుపునిచ్చారు. గిన్నీస్ వరల్ రికారడ్స్ రిషి నాథ్ సైటేషన్ విద్యార్థులకు అందజేశారు. సమావేశంలో టిఎన్. సురేష్, ఎస్.పొన్నుస్వామి, నితిన్ మధుసూదన్ నాగర్కర్, వీరగౌతమన్ పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను ప్రాధాన్యతగా నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్



తిరుపతి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంతశీగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమశీలో జాయింట్ కలెక్టర్ డి.కె. బాలాజీ తో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, ఎస్డిసిలు శ్రీనివాసులు, భాస్కర్ నాయుడు జిల్లాలో వ్డివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖకు -50, పోలీసు శాఖ -3, పంచాయతీరాజ్ శాఖ- 3, సర్వే శాఖ - 3 , రిజిస్ట్రేషన్ శాఖ - 1, మునిసిపల్ కార్పొరేషన్ - 2, ఏపిఐఐసి - 1, ఆర్ అండ్ బి - 1, ఇరిగేషన్ శాఖ - 1, పిడిడిఆర్‌డిఎ - 2 కలిపి మొత్తం 67 వినతులు రావడం జరిగిందని, సదరు అర్జీలను సకాలంలో పరి ష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబం దించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# క్రీడాకారులను వెలికితీయడానికి చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర

- కార్యక్రమానికి సామాజిక బాధ్యతగా దాతలు సహకరించాలి
- కలెక్టర్



తిరుపతిటౌన్, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి వరకు గల యువతలోని క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, వారిలో క్రీడాకారులను గుర్తించడం అని ఈ కార్యక్రమానికి సామాజిక బాధ్యతగా పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర దాతలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమం అమలు కొరకు ఏర్పాట్లపై సిఈఓ, సెట్విన్ మురళి కృష్ణతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెరిట్ సర్టిఫికెట్ మరియు ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయి పోటీల నుండి అందించబడుతుందని, వాటికి సంబంధించి టీ షర్టు, టోపీలు, వసతి భోజనం తదితరాల ఏర్పాటు అవసరమవుతుందని దాతల నుండి నిధులు అవసరమవుతాయని సీఈవో సెట్విన్ తెలుపగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 691 గ్రామ వార్డు సచివాలయ పరిధిలో సుమారు ఒక లక్ష 57 వేల 548 మంది క్రీడాకారులు, మండల స్థాయిలో 78,774 మంది క్రీడాకారులు, నియోజకవర్గ స్థాయిలో 3,876 మంది క్రీడాకారులు, జిల్లా స్థాయిలో 798 మంది క్రీడాకారులు, రాష్ట్రస్థాయిలో 114 మంది క్రీడా కారులు పాల్గొననున్నారు అని అన్నారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనుటకు వచ్చే క్రీడాకారులకు భోజన వసతికి, ఇతర సదుపాయాలకి పారిశ్రామికవేత్తలు, ఇతర దాతలు నిధుల రూపేణా, వస్తు రూపేణా కానీ సహకారం అందించాలని కోరుతూ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నరేంద్ర, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ రెడ్డి, డిప్యూటీ జెడ్ఎం ఏపీఐఐసి జవహర్ పరిశ్రమలు ఇతర యాజమాన్యాలతో సమన్వయం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డా.అరుణ సులోచన పాల్గొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## వైసిపి, బిజెపి సంయుక్త రాజకీయ కుట్రే చంద్రబాబు నాయుడు అరెస్టు



మదనపల్లి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన తుగ్లక్ పరిపాలనే అనుకున్నాం కానీ హిట్లర్ పరిపాలన కూడా రాష్ట్రంలో అమలు చేస్తున్నాడు. రాజకీయ కక్ష సాధింపు లో భాగంగా చేసిన అరెస్టును బహుజన్ సమాజ్ పార్టీ తరపున ఖండిస్తున్నాం.బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తున్నామని ఈ అరెస్టు పూర్తిగా ఒక రాజకీయ కుట్రలో భాగంగా కక్ష సాధింపు చర్యగానే ఉందని బహుజన్ సమాజ్ పార్టీ నే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా భావిస్తున్నారని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తనపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించి నానా గగ్గోలు చేసినటువంటి వ్యక్తి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత తాను చేస్తున్నది ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని కొత్త సాంప్రదాయాలకు తెర తీసాడని గతంలో తమిళనాడు, బీహార్ లాంటి రాష్ట్రాలలో చూసినటువంటి రాజకీయ కక్ష సాధింపు సాంప్రదాయాన్ని జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నాడని. ఈ కక్ష సాధింపు ధోరణులు ప్రజలకు గాని రాష్ట్రానికి గాని మంచిది కాదని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి గాని చంద్రబాబునాయుడు గానీ ఏ స్థాయి వ్యక్తి అయినా తప్పు చేస్తే కచ్చితంగా శిక్షార్హులే కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ సంస్థలని తన జేబు సంస్థలుగా మార్చుకుని కక్ష సాధింపులు చేపట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఇలాంటి కార్యక్రమాలు సమాజ హితానికి గొడ్డలి పెట్టు అన్నారు. ఈ అరెస్టు వెనక ఒక్క వైసీపీ మాత్రమే ఉంది అంటే ఎవరు నమ్మే ప్రసక్తి లేదని దీని వెనక కచ్చితంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర అధినాయకత్వం వుంటూ వారి కనుసనల్లోనే ఈ అరెస్టు జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన ప్రజలందరూ అనుకున్నట్టు తుగ్లక్ పరిపాలనే అనుకున్నాము కానీ ఈరోజు హిట్లర్ పరిపాలన కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నాడు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలంతా వారిపట్ల గౌరవంగా ఉన్నారని భావిస్తూ ఉన్నారు. కానీ ప్రజలు మీ ప్రభుత్వం గురించి గానీ మీ నాయకుల గురించి గానీ మాట్లాడడానికి భయభ్రాంతులకు గురవుతున్నారంటే మీ పరిపాలన ఏ విధంగా ఉన్నదో మీరు ఒకసారి సరిచూసుకోవాలని తెలియజేశారు. నేటి అరెస్టుతో జగన్మోహన్ రెడ్డి తన ఓటమి తానే రాసుకున్నాడని తెలియజేశారు.రాజ్యాంగ విరుద్ధంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కక్ష సాధింపు ధోరణి రాజకీయ కుట్ర అరెస్టులను మానుకోవాలని లేనిపక్షంలో ప్రజలే సరైన బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు సహదేవ రమణ బాలాజీ గంగాధర్ శీను మహేష్ లక్ష్మీపతి ప్రసాద్ అరుణ్ శివ అనిల్ ప్రశాంత్ పెద్దోడు కన్నయ్య హరి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష సాధింపుకే చంద్రబాబు అరెస్టు



పూతలపట్టు, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ప్రజల మేలు కోరే నాయకుడు నారా చంద్రబాబునాయుడుని అలాంటిది రాజకీయ కక్షసాదింపు కోసం అరెస్టు చేయించడం అన్యాయమని పూతలపట్టు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు లతాబాబునాయుడు దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ సోమవారం పీలేరు-చిత్తూరు జాతీయ రహదారి పాటూరు సంతగేట్లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40ఏళ్లరాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి అరోపణలు ఎదుర్కొని చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టడందుర్మార్గమైన చర్యని అన్నారు. నేను జైలుకు వెళ్లానని అందరూ జైలుకు వెళ్లాలి అనుకోవడం అవివేకమన్నారు. ఇదిఅంబేద్కర్ రాసిన రాజ్యాంగమా. లేక రాజారెడ్డి రాసిన రాజ్యాంగమా..... అని ప్రశ్నించారు. నియంత్రణ పాలనపైఅందరూ కలిసి పోరాడాలన్నారు. జగన్ ఒక క్రిమినల్ ఆలోచనలు కలిగిన వ్యక్తిని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపైస్పందిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాల్ని ప్రజలకు వివరిస్తూ ప్రజల మేలు కోరే నాయకుడు చంద్రబాబు అనితెలిపారు. దేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజని ఇలాంటి ఉద్యమైన చర్య ఎక్కడా ఉండదన్నారు. మా నాయకుడినివిడుదల చేసే వరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమ అధినేత గొంతు నొక్కాలని ప్రభుత్వం ఇలా చేస్తుందన్నారు. ప్రజలు అన్ని చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపుతధ్యమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం టిడిపి అధ్యక్షులు వద్లపాటి గిరిధర్ బాబు నాయుడు, మండల సీనియర్ నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై టిడిపి నాయకులు నిరసన

- మా నాయకుని వదిలేదాకా నిరసన ఆపం
- టిడిపి నాయకులు హెచ్చరిక



బంగారుపాలెం, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని జైల్లో పెట్టడం మంచిది కాదనిరాష్ట టిడిపి ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేం^కు చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా బంగారు పాల్ మెయిన్ రోడ్ లో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు కోకో ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో వైస్. సర్పంచి లోకనాథ నాయుడు. మండల ఉపాధ్యక్షులు జనార్ధన్ గౌడ్. వైస్ సర్పంచి లోకనాథ నాయుడు. మాజీ సింగల్ వింటూ అధ్యక్షులు హేమచంద్ర నాయుడు.పలువురు కార్యకర్తలు ఆధ్వర్యంలో రోడ్డుకు అడ్డుగా కూర్చుని మా నాయకుని వదిలే దాకా మేము నిరసన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అనవసరముగా కేసులు పెట్టిమంచిది కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. మా నాయకుడిని రోడ్డున భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం రాసరోక నిరసన తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. మానుకో పోతేభారీ ఎత్తున రోడ్డుపైన ధర్నా చేస్తావని ప్రభుత్వానికి హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు 72 సంవత్సరం అయినా మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయడం మంచిది కాదని అన్నారు. అనంతరం ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా రోడ్డుపైన కూర్చొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మహిళా అధ్యక్షురాలు వల్లేరి కృష్ణకుమారి. మండల అధ్యక్షులు దేవా. రాధిక. సింగల్ విండో మాజీ అధ్యక్షులుహేమచంద్ర నాయుడు. రాజేందర్ నాయుడు రైతు నాయకుడు. జెసిపి శివ. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజునాథు. చంద్రశేఖర్. (కవి). అణువు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు. బాబు. రాజా. రవి. మండల ఎస్ఎస్సి అధ్యక్షులు రవి. ఎంపీటీసీ రవీంద్ర. తెలుగు యువత రమేష్. గిరిబాబు. ఎంపీటీసీ నలగాంపల్లి. గిరి. సర్పంచి చిన్నయ్య. మాజీ సర్పంచి కమల్ నాథ్ రెడ్డి. శ్రీధర్. వనిజ. బాస్మల వంశి. అశోక్. చరణ్. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

- దాదాపు 20 కేజీల కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే



బంగారుపాలెం, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ పార్లమెంటు సభ్యులు. యువ నాయకుడు పెద్దిరెడ్డి కుమారుడు వెంకట మిథున్ రెడ్డి. 47వ జన్మదిన సందర్భంగా మన పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు. మన రాష్ట్ర ఏకిరి కార్పొరేషన్ మాజీ జడ్పీ చైర్మన్. రాయదుర్గా నియోజకవర్గ పరిశీలకుడు ఎంవి కుమార్ రాజా. వ్యవసాయ సలహా మండల చైర్మన్ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. మహాసముద్రం టైగర్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి. వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. ఎంపీపీ అమరావతి. మిధున యువసేన యువ నాయకుడు సేవల అధ్యక్షులు మన కిషోర్ కుమార్ రెడ్డి. జెడ్పిటిసి సోమశేఖర్. యువ నాయకులు వారి ఆధ్వర్యంలో స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో ఘనముగా పూజలు చేసి మిధున జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిధున జన్మదిన సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు తోపాటు ముస్లిం మైనారిటీ నాయకులకు ఆయన సొంత నిధులతో నగదు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే. అన్నారు. పాలయకిరి కార్పొరేషన్ చైర్మన్మరి. ఎం బి కుమార్ రాజా మాట్లాడుతూ మన పార్లమెంటు సభ్యులు ఎంపీ మిధున ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. 47వ జన్మ దిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. జిల్లా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడుగుజాడల్లో మిధునచెప్పినట్లు చేస్తున్నారనిసమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ ఉపాధ్యక్షులు సర్దారు. ఐరాల మండలం కన్వీనర్ బుజ్జి రెడ్డి. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా. మండల యూత్ అధ్యక్షులు జగదీష్. కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు జిల్లా నాయకులు మహేంద్ర. తుమ్మకప్ప వైయస్సార్ పార్టీ యువ నాయకుడు మంజునాథ్. త్యాగరాజులు. శివ. కుమార్. మునీంద్ర. సుధాకర్ రెడ్డి. ఎంబి కృష్ణమూర్తి. సర్పంచి వాణి ప్రియ జిల్లా ఎస్ఎస్ఎల్ సభ్యులు సుబ్రహ్మణ్యం. పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు వైయస్సార్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

బంగారు పాల్యం, సెప్టెంబర్ 11, మనం న్యూస్: పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి 47. వజన్మదిన సందర్భంగా సోమవారం బంగారుపాలి మండలంలోని స్థానిక ముత్యాలమ్మ గుడి ఆలయం ముందు మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి చిత్తూరు జిల్లా ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. మిథున్ రెడ్డి బంగారుపాలెం మండలం ముస్లిం సోదరుల కోసం ఆయన నిధులు ప్రజలకు ఇచ్చిన ఘనత ఎంపీ మిథున్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఇటువంటి జన్మదినం ఏడుగురు మరెన్నో చేసుకోవాలని మిథున్ యువసేన అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ప్రాణదాన పథకం క్రింద 71 మంది పేద రోగుల ఎంపిక



తిరుపతి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్లో సోమవారం సాయంత్రం టి.టి.డి. జె ఈవో (విద్యా, వైద్య విభాగం) సదాభార్గవి అధ్యక్షతన, స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా ఆర్.వి. కుమార్ ఆధ్వర్యంలో ప్రాణదాన కమిటీ సమావేశంనిర్వహించారని మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రాము తెలిపారు. ఈ సమావేశంలో 71 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. పేషంట్ల యొక్కఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. కార్డియో థొరాసిక్ 13, జనరల్ సర్జరి-01, మెడిసిన్-02, మెడికల్ అంకాలజీ- 01, నెఫ్రాలజి 06, న్యూరాలజీ -06 న్యూరో సర్జరీ-19, గైనకాలజి-01, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి 14, రేడియేషన్ ఆంకాలజి -04, సర్జికల్ ఆంకాలజి -04 మొత్తం 71 మంది పేదరోగులను ప్రాణదాన పథకం క్రింద ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారన్నారు. స్విమ్స్ కమిటి హాల్లో జరిగిన ఈ సమావేశంలో ప్రాణదాన కమిటీ సభ్యులు అదనపు ఎఫ్ సిఎ రవి ప్రసాద్, టిటిడి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎ.బి. నర్మద, స్విమ్స్ ఆర్.ఎం.ఓ. డావ కోటిరెడ్డి, రుయాసి. ఎస్.ఆర్.ఎం.ఓ. డాఎఎ రవికుమార్, స్విమ్స్ వైద్యులు సి.టి. సర్జరీ డ్రా! వినోద్ భాను. న్యూరాలజి ప్రొవనందగోపాల్ న్యూరో సర్జరీ అసిస్టెంట్ ప్రొ! డా! ప్రవీణ్ కుమార్, గ్యాస్ట్రో ఎంట్రాలజి డావ శివరామ్, మెడికల్ ఆంకాలజిఅసిస్టెంట్ డాః సింధూ, యూరాలజీ అసిస్టెంట్ డావ హర్షవర్ధన్. మెడిసిన్ విభాగం అసిస్టెంట్ డా! దేవిక రెడ్డి, సర్జికల్ ఆంకాలజి డావ నరేంద్ర రేడియేషన్ ఆంకాలజి డ్రా! సుబ్రమణియన్, డెర్మాటాలజి అసిస్టెంట్ ప్రొ డా! సురేఖ. ఆప్తమాలజీఅసిస్టెంట్ ప్రొ.లలిత పాల్గొన్నారు.

# నేరస్థులు పాలకులైతే నీతిమంతులు జైలుకెళ్తారనేది నిరూపించారు

• తెలుగుదేశం నాయకులు





కుప్పం, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించిచంద్రబాబు నాయుడు రిమాండ్,అరెస్ట్ ను ఖండిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం బంద్ కార్యక్రమానికి తెదేపా శ్రేణుల తో కలిసి బయలుదేరినారు ఎమ్మార్పీఎస్,జనసేన పార్టీ నేతలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కలుసుకొని సంఘీభావం తెలియజేసి తెదేపా ఆధ్వర్యంలో జరుగుతున్న బందుకు వారి పూర్తి మద్దతును తెలియజేశారు. చంద్రబాబునాయుడు అరెస్టుతో రాష్ట్రమంతా కన్నీటి పర్యంతంతె దేపా శ్రేణులు బాబు గారు త్వరగా విడుదల కావాలంటూ నిరసనలు ఆందోళనలు చేపట్టినారుఉద్యోగాలు కల్పించడం ఆయన చేసిన నేరమా. అభివృద్ధిని పరుగులు పెట్టించడం ఆయన చేసిన పాపమాచంద్రబాబు నాయుడు ఆయన హయాంలో ఆంధ్ర రాష్ట్రానికి కొన్ని వేల కంపెనీలను తీసుకువచ్చారు.ఆయనకు స్కామ్‌లు చేయటం రాదుఈ నాలుగున్నర సంవత్సరాలలో వైన్స్ ,మైన్స్ ఇసుక,ల్యాండ్ స్కాములతో వైసీపి పార్టీ నేతలు ఎంత దోచుకోని దాచుకున్నారో ఈ రాష్ట్ర ప్రజానీకానికి అంతా తెలుసుకేవలం జగన్ రెడ్డి తన పైశాచిక ఆనందం కోసం ఒక సామాజిక వర్గాన్ని అణిచివేయాలనే కక్షపూరిత ధోరణితో పన్నిన పన్నాగం ఇదినేరస్థుడు జనాల్లో తిరుగుతున్నాడు మంచి మనిషిని జైలుకు పంపించారు. తక్షణమే చంద్రబాబునాయుడు ని విడుదల చేయాలి. లేదంటే ఈ ఉద్యమం తీవ్రతరమవుతుంది ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత ఆంధ్రప్రదేశ్ చరిత్రలో లిఖించాల్సిన ఈరోజు చీకటి రోజుగా వైసిపి దుర్మార్గుల పరిపాలనను దేశమే కాదు ప్రపంచం మొత్తం చూస్తున్న ఈ దుర్మార్గ పాలనను పాలకుడైన వైయస్సార్ తాత తండ్రి మనవడు రాక్షసుల పాలనలో తాత ఉన్నప్పుడు ఒక ప్రాంతాన్ని అల్లకల్లోలం చేశాడు తండ్రి తనయుడు కోసం ఐక్యమత్యంగా ఉన్న రాష్ట్రాన్ని విభజనకు తోడ్పడి కొడుకుకి అప్పగించి ఈరోజు ఆంధ్రప్రదేశ్ సర్వనాశనాన్ని చేసిన చీకటి రోజుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఒక్కసారి ఆలోచన చేయండి ఇలాంటి దుర్మార్గమైన పరిపాలకుడు మనకు కావాల్నా ఏ మచ్చా లేనిచంద్రుణ్ణి ఈరోజు మచ్చ పడ్డ చంద్రుడిగా మన చంద్రన్న చూస్తున్న ప్రతి ఒక్క ఆంధ్ర ప్రదేశ్ అక్కాచెల్లెళ్ల అన్న తమ్ముళ్ల గుండెల్లో బాధను దిగమింగుకొని ఇక మన మందరము ఏకతాటిపై వచ్చి ఈ వైసీపీ నాయకుల దుర్మార్గాన్ని రౌడీజాన్ని తొక్కుకుంటూ పోతూ ఎదురొచ్చిన ఎవడైనా సరే లెక్కచేయకుండా తెలుగుదేశం కార్యకర్త అంటే ఏమిటో మనం చూపిద్దాం మన ఆవేశం మన చంద్రన్నకు మేలు చేసేదిగా ఉండాలే కానీ మచ్చ తీసుకురాకూడదు మనకు ఆదర్శంగా ఉన్న మన కాన్‌స్టెన్సీ లీడర్లను ఆదేశానుసారం నడుచుకొని మనం చంద్రన్న సైనికులుగా పేరు తెచ్చుకుందాం వైఎస్సార్ పార్టీ వాళ్ళుఎక్కువ ఊహిస్తున్నామేమో. ఫ్యాక్షన్ మనస్తత్వాలు, ఎమోషన్, సెంటిమెంట్ లేని రాక్షసులు అలానే ఉంటారు, వాడి వెనుక నడిచే మంద కూడా అలానే ఉంటారు. చంద్రబాబు నచ్చని కొంత మందికి జైల్ లో పెట్టాం అన్న తృప్తి మిగిలింది ఏమో, రేపు లోకేష్ నీ అచ్చం నాయుడు నీ పెట్టేస్తే టిడిపి కి కాస్త సెట్ ప్ అవుతుందేమో కానీ వెనక్కు లాగి వదిలిన బాణం లో ముందుకు వెళ్తుంది అనేది ఖచ్చితం. ఈ మాత్రానికే మోడీకి శరణు అనాలి, రాహుల్ గాంధీ కి జేజేలు కొట్టాలి అనాల్సిన పని లేదు. టిడిపి ఎలా రాజకీయ పార్టీ నో అవి కూడా అలాగే రాజకీయ పార్టీలు, వాటి విస్తృతి పెద్దది, టిడిపి విస్తృతి చిన్నది అంతే తేడా. స్థానిక పరిస్థితులు వేరే ఉంటాయి. మోడీ అంత పీకుడు గాడు అయితే 2018 లో కేసీఆర్ ఎలా వచ్చాడు? మొన్న కర్ణాటక లో కాంగ్రెస్ ఎలా వచ్చింది, మమత ఎలా గెలిచింది, ఢిల్లీ కోటలో కేజ్రీవాల్ ఎలా పాగా వేశాడు, స్టాలిన్ ఎలా గెలిచాడు. పంజాబ్ లో ఆప్ ,రాజస్థాన్ లో కాంగ్రెస్ మోడీ సెంటర్ లో వుండగానే కదా వచ్చాయి. జగన్ కి ఇది తాత్కాలిక ఆనందం ఇవచ్చు, చంద్రబాబు కులం వల్లనో, లేదా స్ట్రిక్ట్ గా తీసుకున్న జీతానికి పని చేయమన్నారు అనో, లేదా ఆయన్ని ద్వేషించాలి కాబట్టి ద్వేషించే వాళ్ళని, లేదా లక్ష్మి పార్వతి అభిమానులను సీరియస్ గా తీసుకునే పని లేదు. వీళ్ళ ఓట్లు ఎప్పుడూ ఆయనకి పడలేదు, పడవు కూడా. తెలుగుదేశం కాడర్ ఓట్లు ఎలాగూ ఆయనకే. ఇలాంటి అరెస్ట్ లు టార్చర్ వల్ల ప్రజల్లో ఆలోచన పెరుగుతుంది, ప్రజలు ఎప్పుడైతే ఆలోచించటం మొదలు పెడతారో అప్పుడు చర్చలు పెరుగుతాయి,చర్చలు ఎప్పుడు పెరుగుతాయో అప్పుడు అభిప్రాయాలు మారతాయి, అభిప్రాయాలు ఎప్పుడు మారతాయో అప్పుడు ప్రభుత్వాలు మారతాయి.దీనికి మోడీ, జగన్, కేసీఆర్,చంద్రబాబు ఎవరూ అతీతులు కాదు. ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఇలాంటి పనుల వల్ల అసహ్యంగా మారుతుంది.2019 వరకు అభివృద్ధి, అడ్మినిస్ట్రేషన్ అంటూ రాజకీయం గాలికి వదిలేసి రాష్ట్రం కోసం తపన పడిన ఫలితమే ఈ రోజు ఇచ్చిన రిమాండ్. ఆ రోజు నిజంగా రాజకీయం చేసి ఉంటే అలా ఈగ వాలకుండా పాదయాత్ర జరిగేదా? వాడ్ని ఇబ్బందులు పెట్టాలి అంటే ఎన్ని అవకాశాలు, ఎన్ని ఛాన్సులు. కానీ నా రాష్ట్రం నా ప్రజలు అనుకుని పార్టీని వదిలేసి కష్టపడిన దాని రిజల్ట్ ఇవ్వాల్టి రిమాండ్. 1995 సంక్షోభం తర్వాత ఆయన రాజకీయం చేసింది ఎక్కడ? 1999 లో రెండో సారి సిఎం అయ్యిన దగ్గర నుంచి 2019 వరకు అడ్మినిస్ట్రేటర్ గా దేశంలో ఎవరికి అందని స్థాయి లో అప్డేట్ అయిన ఆయన రాజకీయ నాయకుడిగా ఇరవై ఏళ్ల క్రితం ఆగిపోయారు. 1985 సంక్షోభం, 1995 లో సంక్షోభం నుంచి పార్టీని గట్టెక్కించి అపర చాణక్యుడు గా పేరు తెచ్చుకున్న ఆయన ఈ ఇరవై ఏళ్ళు ఆ టాగ్ తో లాగించేసారు కానీ, వాస్తవానికి ఆ టాగ్ కి తగిన పెద్ద మూవ్స్ ఎం చెయ్యలేదు. ఇంకా కొన్ని ఎశ్రీఅఎవతీంఉన్నాయి. కేసీఆర్, మోడీ లాంటి విషపు సర్పాలను నమ్మి పొత్తు పెట్టుకున్న ఆయన ఇంకా మారిన రాజకీయాన్ని ఫాలో అవ్వలేదు, అప్డేట్ అవ్వలేదు అనేది నా అభిప్రాయం అన్నారుఇప్పుడు ఈ జోల్ట్ తో ప్రస్తుత రాజకీయాలు ఎలా ఉన్నాయి అని ఒక అవగాహన వచ్చి ఉంటుంది, ఈ రోజు ఆయన మొహం లో కనిపించిన బాధ, షాక్ పిచ్చి కేసులో అరెస్ట్ అయ్యాను అని కాదు, అసలు ఇలాంటి ఒక పిచ్చి కేసు తీసుకుని తన స్థాయి ఉన్న నాయకుడిని అడ్డగోలుగా అరెస్ట్ చేసే స్థాయికి రాజకీయాలు మారాయి అని అయ్యి ఉండొచ్చు. ఇప్పుడు ఆయన అనుభవానికి, ఇలాంటి అవసరం ఉన్నాయి అని కనపడితే, దానికి లోకేష్ దూకుడు తోడు అయితే ఇంకొక స్థాయి రాజకీయాలు ఇంకొక కొత్త డి మెంషన్ పాలిటిక్స్ చూడొచ్చు. లేదు ఆయన ఇంకా అభివృద్ధి మీదనే ఫోకస్ చేస్తాను అంటే చేయమనండి, లోకేష్ తో కొత్త రాజకీయాలు చూపిస్తాం. ఈ రిమాండ్ ఏమి యుగాంతం కాదు, టిడిపికి ఒక కొత్త యుగ ప్రారంభం. చేయని నేరానికి చంద్రబాబును అరెస్టు చేశారు14 ఏళ్లు సీఎంగా పని చేసి రాష్ట్రానికి లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చిన దార్శనికుడు చంద్రబాబువైసీపీ అరాచక పాలనపై అన్ని పక్షాలు ఏకమయ్యాయిబంద్ ప్రశాంతంగా జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల సమస్య తలెత్తేలా వ్యవహరిస్తోందిజగన్ పతనం ప్రారంభమైందిచంద్రబాబుని అరెస్ట్ చేసినందుకు జగన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదటిడిపి ఏపీ బంద్ పిలుపులో భాగంగా కార్యక్రమం చేస్తున్నారు టిడిపి నాయకులను. సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్టు చేశారుతప్పుడు కేసులు బనాయించారనిమాకే సెక్షన్ 144 సెక్షన్ 30..! వైసీపీ నాయకులకు లేదా? వైసీపీ నాయకులు బాణ సంచాలు కాల్చుతూ స్వీట్లు పంచుకుంటూ ర్యాలీలు చేస్తూ స్వైర విహారాలు చేస్తున్నారువైసీపీ ఎమ్మెల్యేల మంత్రుల పర్యటనలు జరుగుతున్నాయివాళ్లకు లేని నిబంధనలు మాకెందుకు? తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి అన్ని పోలీసు స్టేషన్లలో పెట్టారుమీ నిబంధనలకు అనుగుణంగానే మేము వస్తాము మా నాయకులను వదిలిపెట్టండిఇది దుర్మార్గమైన అక్రమమైన కేసు 2021 లో ఎఫ్ఐఆర్ పెట్టారు 2023లో 37 గా చంద్రబాబు నాయుడు గారిని పెడతారా? అర్ధరాత్రి పూట వెళ్లి సిఐడి పోలీస్ ఆయనను నిద్రలేపుతారా? 16 గంటలు కోర్టులో కూర్చోబెడతారా? సిఐడి కార్యాలయం లో 12 గంటలకు కూర్చోబెడతారా? ఎటు పోతుంది ఈ రాష్ట్రం! ఈ రాష్ట్ర సంపాదన కాపాడి రాష్ట్ర గౌరవాన్ని పెంచి 14 ఏళ్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజిత ఏపీలో ముఖ్యమంత్రిగా ఆయన తెలుగుజాతి గౌరవాన్ని ఔన్నత్యాన్ని ప్రపంచ స్థాయిలో పెంచారుమంచోడు జైల్లో ఉన్నాడు పిచ్చోడు లండన్‌లో ఉన్నాడు అని ఐటి పిల్లలు ధర్నా నిర్వహించి చెబుతున్నారూ



## ప్రశాంతంగా ముగిసిన రాష్ట్ర టిడిపి బంద్



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 11, మనం న్యూస్: నంద్యాలలో నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడంతో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిచ్చింది. సోమవారం చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని ఆదేశాల మేరకు ఆ పార్టీ చిన్న గొట్టిగల్లు మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు బంద్ లో పాల్గొన్నారు.కన్వీనర్ బెల్లంకొండ మురళి యడంవారిపల్లి జాతీయ రహదారి పై టైర్ లను కాల్చి బంద్ కు మద్దతు తెలిపారు.భాకరాపేట సీఐ సురేంద్ర రెడ్డి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగనివ్వకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. పోలీసులు ముందస్తు జాగ్రత్తల కోసం తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులైన మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, సుబ్రహ్మణ్యం, పార్లమెంట్ కార్యనిర్వాహన కార్యదర్శి కొట్టే శివకుమార్లను హౌస్ అరెస్టులను చేశారు. మండలంలో 144 సెక్షన్ ను పటిష్టంగా అమలు చేశారు. నారా చంద్రబాబు నాయుడు మూడుసార్లు రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిగా సేవలందించడం పట్ల పలువురు ఆయనపై సానుభూతి తెలిపారు. కొన్నిచోట్ల చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా అంగళ్లను మూసివేసి బంద్ కు సహకరించారు. ఎర్రవారిపాలెం మండలంలో..... టిడిపి మండల అధ్యక్షుడు దేశి రెడ్డి రఘునాథ్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు భారీగా పాల్గొని బంద్‌ను నిర్వహించారు. పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తమయి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేశారు.

## మొగిలిగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం, సెప్టెంబర్ 11, మనం న్యూస్: స్వయముగా వెలిసియున్న శ్రీ ముగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7.30. గంట నుండి 9 గంటల వరకు సర్పదోష నివారణ పూజలను నిర్వహించినట్లు ఆలయ వంశపా ధర్మకర్త ఎంబి విజయ్ కుమార్ నాయనవారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆలయ అర్చకులు. దండుపాన్ని గురువులు .. రెడ్డప్ప గురుకుల. అష్టేశ్వర్ గురువులు. సోమేశ్వర గురుకుల వారి ఆధ్వర్యంలో ఆలయాల సుబ్రపరిచి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు అభిషేకలు నిలిచారు. సోమవారం కాడముతో ఆలయంలో భక్తులు కిటకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది మధు కుమారు పలువురు వారి ఆలయానికి వచ్చిన భక్తులకుపసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

## స్విమ్స్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం



తిరుపతి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సదుం టి.టి.డి కళ్యాణ మండపం నందు సోమవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరంనకు నిర్వహించినారు.కుంచె లక్ష్మీపతి అభ్యర్ధన మేరకు నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంనకు సదుశీ పరిసర ప్రాంత ప్రజలు ఈ శిబిరానికి స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరంను నిర్వహించిన రక్తదాతలను స్విమ్స్‌సంచాలకులు ఉపకులపతి డావ ఆర్.వి. కుమార్ అభినందించారు. ఈ రక్తదాన శిబిరం స్విమ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డాకటర్. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో బ్లడ్ బ్యాంక్ వైద్యులు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 29 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా 27 మంది వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ డావ ప్రశాంత్, డావ ఆర్. పురుషోత్తం రెడ్డి, డా.వి. హరిప్రసాద్. నర్సింగ్ సిబ్బంది కె.రమాదేవి, ఇందిరమ్మ , బి.శ్రీదేవి, విద్యార్థిని, విద్యార్థులుతదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

## చంద్రబాబు నాయుడు అరెస్ట్, రిమాండ్‌కు నిరసన

• రిమాండ్‌కు నిరసనగా పాకాలలో బంద్

పాకాలలో స్వల్ప ఉద్రిక్తత



పాకాల, సెప్టెంబర్ 11, మనం న్యూస్: తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ..చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ చేపట్టిన నిరసన కార్యక్రమం స్వల్ప ఉద్రిక్తతలకు దారితీసింది. సోమవారం తెలుగుదేశం నిరసన కార్యక్రమంలో భాగంగా పాకాల ఆర్టీసీ బస్టాండ్ వద్ద పులివర్తి వినీల్ ఆధ్వర్యంలో సుమారు రెండు వందల మందికి పైగా కార్యకర్తలు, నాయకు లు కలిసిపాకాల ఆర్టీసీ బస్టాండు వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది.పాకాల పోలీసులు 144 సెక్షన్ అమల్లో ఉందంటూ వినీల్ ను అక్కడి నుంచి బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తరలించే ప్రయత్నం చేశారు.పట్టణంలో అన్ని కార్యక్రమాలు సాగుతుంటే తమకెలా 144 సెక్షన్ అమలలో ఉంది అంటూ పోలీసులను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. దీనితో ఆవేశానికి గురైన వినీల్ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎమ్మెల్యే సతీమణి తమ గ్రామానికి వస్తే మంచినీళ్లు ఇచ్చి పంపించామని ఎక్కడ కేసులు పెట్టలేదని అయితే నేడు తమ తల్లి పై కేసు పెట్టి అరెస్టు చేయడం దారుణమని,దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.అనంతరం పులివర్తి వినీల్ ని పోలీసులు బలవంతంగా లాకెళ్లి తమ వాహనంలో పోలీస్ స్టేషన్ కు తరలించారు.కార్యకర్తలు జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొద్ది సేపు పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించారు.

## కుప్పంలో ఘోర రోడ్డు ప్రమాదం



కుప్పం, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : గుడిపల్లి మండలం సంబంధించి చిన్న శెట్టిపల్లి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్ త్రిలోక్, లక్ష్మీపురం కి చెందిన టిడిపి నేత లోకేష్ తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఇద్దరినీ బెంగళూరు ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. టిడిపి బంద్ లో భాగంగా సోమవారం కుప్పం నుండి శాంతిపురం వైపు లోకేష్, త్రిలోక్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చిన్నశెట్టిపల్లి సమీపంలో ద్విచక్ర వాహనం పాలు ట్యాంకర్ ఢీకొనడంతో ఇద్దరు టీడీపీ నేతలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.

## చంద్రబాబు దేశంలోనే అతిపెద్ద ఆర్థిక ఉగ్రవాది, కరప్షన్ కింగ్

• చంద్రబాబుపై కక్ష సాధించే అవసరం తమకు లేదు

• స్కిల్ స్కామ్ పాత్రధారి, సూత్రధారి చంద్రబాబే

• చంద్రబాబు అవినీతిలో కూరుకుపోయిన అవినీతి ముత్యం

• మంత్రి ఆర్కే రోజా ధ్వజం



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: చంద్రబాబు దేశంలోనే అతిపెద్ద ఆర్థిక ఉగ్రవాదని,బోగస్ కంపెనీలతో దోచుకున్న కరప్షన్ కింగ్ అని మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు.తిరుపతి రూరల్ మండలంలోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం మంత్రి ఆర్కే రోజా మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు అవినీతిలో కూరుకుపోయాడని,చంద్రబాబుపై కక్షసాధించే అవసరం తమకు లేదని,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ పెట్టింది ప్రజల కోసమని ఆమె చెప్పారు.స్కిల్ స్కామ్ పాత్రధారి,సూత్రధారి చంద్రబాబేనని రోజా దుయ్యబట్టారు.తన అధికారాన్ని చంద్రబాబు దోపిడీ కోసమే ఉపయోగించుకున్నారని విమర్శించారు.అధికారాలున్నాయి కాబట్టే కోర్టు రిమాండ్కు పంపిందని తెలిపారు.స్కిల్ స్కామ్ జరగలేదని,తాను తప్పు చేయలేదని చంద్రబాబు చెప్పగలిగారా అని ప్రశ్నించారు. బాబు లాయర్లు కుంటిసాకులపైనే వాదించారని అన్నారు.జీఎస్టీ అధికారులు చంద్రబాబుకు లేఖ రాసిన మాటం నిజం కాదా..స్కిల్ స్కామ్లో ఈడీ విచారణ జరిపింది నిజం కాదా..బాబుకు ఐటీశాఖ నోటీసులు ఇచ్చింది నిజం కాదా..పక్కా ఆధారాలతో దొరికితే కొందరు గగ్గోలు పెడుతున్నారు.వ్యవస్థలను మేనేజ్ చేసుకొని ఇన్నాళ్లూ తప్పించుకున్నారు.దత్తపుత్రుడు, ఉత్తపుత్రుడు చంద్రబాబు అవినీతి పై ఎందుకు మాట్లాడరని,టీడీపీ నేతలు, పవన్ నోరు అదుపులో పెట్టుకోవాలని తప్పు చేసి ఇంకా బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు.టీడీపీ బంద్ను ప్రజలు పట్టించుకోలేదని,సాక్ష్యాధారాలతో దొరికిపోయి బంద్కు పిలుపునిస్తారా..సీఎం జగన్ పేరు చెబితే ఎన్నో పథకాలు గుర్తొస్తాయి.చంద్రబాబు పేరు చెబితే అన్ని స్కాంలే గుర్తొస్తాయి.చాలా స్కిల్డా స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ చేశారు.అమరావతిలో భూముల్ని దోచుకున్నారు.పోలవరం,పట్టిసీమ వరకు అవినీతి చేశారు.ప్రజల నెత్తిన టోపీ పెట్టి నిధులు దోచేశారు.కక్షసాధింపులకు పాల్పడిన చరిత్ర చంద్రబాబుది. చంద్రబాబు సానుభూతి రాజకీయాలు ప్రజలు నమ్మరని విమర్శించారు.జనసేన పార్టీని పవన్ చంద్రసేనగా మార్చేశారు.అవినీతికి పాల్పడిన వ్యక్తికి పవన్ మద్దతిస్తున్నారు.బీజేపీ బంద్కు సపోర్టు చేయకున్నా పవన్ ఎందుకు మద్దతిచ్చారు..పవన్ పవర్ స్టార్ కాదు.ప్యాకేజ్ స్టార్.చంద్రబాబు అవినీతిపై గతంలో పవన్ మాట్లాడటం నిజం కాదా..ప్యాకేజీ కోసమే పవన్ చంద్రబాబుకు మద్దతిచ్చారు.ముద్రగడను చంద్రబాబు ఇబ్బందిపెట్టినప్పుడు పవన్ ఏమయ్యారు.. మీ అన్నయ్య చిరంజీవిని ఎయిర్పోర్టులో అడ్డుకున్నప్పుడు రోజాపై దోర్ల లేదే.షెల్ కంపెనీల్లో పవన్కు కూడా వాటా ఉన్నట్టుంది. దర్యాప్తులో అన్నీ బయటకొస్తాయి.అందరికీ ఒకటే చట్టం ఉంటుందని మంత్రి రోజా అన్నారు.చంద్రబాబు కోసం పరుగెత్తుకుంటూ వస్తే శాంతిభద్రతలు దృష్ట్యా వెనక్కు పంపితే ఏపీకి రావాలంటే పాస్ పోర్టు కావాలంటావా అని రోజా ప్రశ్నించారు.పవన్ దిగజారి పోయి జగన్ పై అనాలోచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు.లోకేష్,అచ్చెన్నాయుడు కూడా త్వరలో అరెస్ట్ అవుతారని,రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేసే ఆలోచనలు ముఖ్యమంత్రి జగన్ చెయ్యరని ఆమె అన్నారు.

## ఘనంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



మదనపల్లె క్రైమ్, సెప్టెంబరు 11, మనం న్యూస్ : రాజం పేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమ వారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మనూజరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడంతో పాటు రక్తదానం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అలాగే టమోటా మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శారదమ్మ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న సేవలో ఏకవీర సేవా ఫౌండేషన్ ప్రతాప్ స్వామి

రామచంద్రపురం, సెప్టెంబర్ 11, మనం న్యూస్: శ్రావణ మాస అజ ఏకాదశి పురస్కరించుకొని శ్రీశైలభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వా ర్లసేవలో పాల్గొనటం జరిగింది.నిన్న భ్రమరాంబ, మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవటం చాలా సంతోషం. లోకకళ్యాణార్థం ఉభయ దేవాలయాల్లో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వామివారి స్పర్శ దర్శనంతోపాటు స్వామివారి అభిషేకం సేవ మరియు కుంకుమార్చన సేవలో పాల్గొనటం పూర్వజన్మ సుకృతం. స్వామి వారి దర్శనానంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇ.ఓ. లవన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆయిషాను ఆదర్శంగా తీసుకోవాలి



మదనపల్లి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలలో ప్రతిభను కనపరచి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన ఆ యిషాను ఆదర్శంగా తీసుకోవాలని మదనపల్లె ఉప విద్యాధికారి కృష్ణప్ప విద్యార్థులను కోరారు. సోమవారం సాయంత్రం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆయిషా అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో పాటు కృషి ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు అన్నారు. గ్రూప్ సర్వీసెస్‌లో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన ఆయిషా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే తమలక్ష్యా లు గానిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని కోరారు.అనంతరం ఆయిషాను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు ప్రభాకర్ రెడ్డి రాజగోపాల్ హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగలను వదిలేసి మా నాయకుడిని అరెస్టు చేయడం ఏమిటి?

- ఇది అప్రజాస్వామ్యం కాదా
- టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి
- తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ వద్ద పులివర్తి సుధా రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు







తిరుపతి రూరల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ తో చంద్రగిరి నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు రగిలిపోయారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి అధిష్టానం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గం లోని ఆరు మండలాలలో నిరసనలు హోరెత్తాయి.చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను వ్యతిరేకిస్తూ తిరుచానూరు రోడ్డు సమీపంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద తెలుగు తమ్ములతో కలిసి పులివర్తి సుధా రెడ్డి ధర్నా నిర్వహించారు.జగన్ సర్కార్ తీరును ఎండగట్టారు.ఈ క్రమంలోనే తిరుచానూరు పోలీసులు ఆమెను టిడిపి నాయకులను,కార్యకర్తలను అదుపులోకి తీసుకొని,పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అవినీతి అక్రమాలకు పాల్పడి, తప్పించుకుని తిరుగుతున్న దొంగలను విడిచిపెట్టి నిజాయితీగా ఆంధ్రప్రదేశ్ కోసం పాటుపడ్డ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేసి,ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామ్యం కాదా అని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అని జగన్ సర్కార్ పై ఫైర్ అయ్యారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ లో అసలు ప్రాథమిక హక్కులు అమలు అవుతున్నాయా అని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం,స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు తూట్లు పొడిచి, కుట్ర,కుతంత్రాలకు,ప్రతీకార రాజకీయాలకు ఆజ్యం పోస్తూ రాష్ట్రంలో అలజడిని సృష్టిస్తోందని ఆమె ధ్వజమెత్తారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తీరును యావత్ ప్రపంచం తప్పుపడుతోందని ఆమె అన్నారు. తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.

## మదనపల్లెలో బంద్ ప్రశాంతం, పాక్షికం

- 30 మందిపై ప్రివెంటివ్ కేసులు నమోదు



మదనపల్లె క్రైమ్, సెప్టెంబరు 11, మనం న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ శ్రేణులు సోమవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మదనపల్లెలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దుకాణాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ముఖ్యంగా ప్రయాణికుల సౌకర్యార్థం నిమిత్తం ఆర్టీసీ సర్వీసులను యధావిధిగా కొనసాగించారు. ప్రజా కార్యకలాపాలు కొనసాగాయి. పోలీసులు పట్టణంలో కలియ తిరుగుతూ శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చర్యలు తీసుకున్నారు. టీడీపీ, జనసేన ముఖ్య నేతలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకోవడంతో పాటు హౌస్ అరెస్టులు చేసి ఇళ్ల వద్ద కాపలా ఉన్నారు. జనసేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి కార్యకర్తలతో కలసి నిమ్మనపల్లె సర్కిల్‌లో నిరసన చేస్తుండగా వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అలాగే టీడీపీ యువ నేత దొమ్మలపాటి యశస్విరాజ్ శివనగర్ లోని తన నివాసం వద్ద కార్యకర్తలతో కలసి నిరసన వ్యక్తం చేస్తుండగా తాలూకా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఇందులో భాగంగా మొత్తం 30 మందిపై ప్రివెంటివ్ కేసులు నమోదు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. డీఎస్పీ కేశప్ప ఆధ్వర్యంలో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీంతో మదనపల్లెలో బంద్ ప్రశాంతం, పాక్షికంగా జరిగింది.

## మాజీ ముఖ్యమంత్రి అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులు ర్యాలీ



బి .ఎన్ కండ్రిక, సెప్టెంబర్ 11, మనం న్యూస్: తెలుగుదేశం జాతీయ పార్టీఅధ్యక్షులు నారచంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట సందర్భంగా సత్యవేడునియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ ఆదేశాలు మేరకు బుచ్చినాయుడు కండ్రిగ మండలం, మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుంచి బందు పాటిస్తూ బుచ్చినాయుడుకండ్రిగ మండల హెడ్ కోటర్స్ లో కాటూ రు, 10వ మైలు,పల్లమాల ,ఆలత్తూరువేణుగోపాలపురం ,పుత్తేరి పీవీ కండ్రిగ పంచాయతీలలో మెయినరోడ్ రహదారులు దిగ్బంధన చేసి అన్ని ప్రభుత్వకార్యాలయాలను, ప్రాథమికపాతశాలు, హైస్కూల్లు, బ్యాంకులను మూసివేయించడం జరిగినది మండలతెలుగుదేశం పా ర్టీ అధ్యక్షులుయం సుధాకర్ నాయుడు, క్లస్టర్ కన్నయ్య నాయుడు, ఉషారాణి, ముని సుబ్బయ్య, శ్రీనివాసులు, మనోహర్ నాయుడు, శశి యాదవ్, నరేంద్ర యాదవ్, శ్రీనివాసులు, వీర రాఘవులు యాదవ్, రవి యాదవ్, సురేష్ యాదవ్, దాము, మురళి, మునయ్య నాయుడు, రవి నాయుడు, రాధాకృష్ణ, సురేష్ బాబు, ధనుంజయులు, సుబ్బారావు, గోపికృష్ణ, రమేష్, బాబు నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- పులివర్తి నాని



చంద్రగిరి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : చంద్రగిరి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ స్వచ్ఛం దంగా షాపులు మూసివేశారు. కొందరు వైసిపి వారు బలవంతంగా షాపులు తెరవమన్నట్లు తెలి పారు. 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో రాష్ట్రానికి ఎంతో మేలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కష్టాల్లో ఉన్నా రు. కాబట్టి మేమే స్వచ్ఛందంగా షాపులు మూసివేస్తామని షాపు యజమానులు బంద్‌కు సహకరిం చారు. బంద్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పులివర్తి నాని వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరుణ యాగంతో రాష్ట్రం దేశం సుభిక్షం

- శ్రీవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు
- టీటీడీ చైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డి

చంద్రగిరి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలనే సంకల్పం తోనే టీటీడీ వరుణ యాగం నిర్వహించినట్లు చైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డివెల్లడించారు. శ్రీనివాసమంగాపురం ఆలయంలో అష్టోత్తర శత కుండాత్మక మహా శాంతి వరుణ యాగం ముగింపు సందర్భంగా సోమవారం ఈవో ఎవి ధర్మారెడ్డి తో కలసి గోపూజ చేశారు . అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరుణుడిని ప్రసన్నం చేసుకునేందుకు మూడు రోజులపాటు ఈ యాగం నిర్వహించినట్లు తెలిపారు. మూడు రాష్ట్రాలకు చెందిన 210 మందిరుత్వికలు వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం యాగంనిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోజేఈవో వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈ వో వరలక్ష్మి, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం ఆఫీసర్ రాజగోపాల్, డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు, ఏఈవో గోపీనాథ్, పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ నాయకుల నిరసన



రామచంద్రాపురం, సెప్టెంబర్ 11, మనం న్యూస్: నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి రిమాండ్ కు పంపిన విధానాన్ని నిరసిస్తూ తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు రామచంద్రాపురం మండలం కేంద్రం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్లో రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం తెలుగు దేశం నాయకులు ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ పాఠశాలలను ,బ్యాంకులను, మూయించ డానికి ప్రయత్నించినా యధావిధిగా అధికారులు విధులు నిర్వహించారు . ఆర్ టి సి బస్సులను ఆపేందుకు ప్రయత్నించారు బస్సు లు యధావిధిగానే తిరిగాయి. స్థానిక ఎస్సు గిరిబాబు బృందంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చేసుకోకుండా గట్టి బందోబస్తు నడుమ బంద్ ప్రశాంతంగా జరిగింది .ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి మండిపడ్డారు . మా నాయకుడు చంద్రబాబు నాయుడునివెంటనే విడుదల చేయాలని ,లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని ఆయన హెచ్చరించారు .త్వరలోనే జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉందన్నారు. అయ్యా జగన్ మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో 175 శాసనసభ్యులల్లో చాలా మందికి డిపాజిట్లు గల్లంతు అవుతుందని హెచ్చరించారు మీ ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ సిపి నాయకులు ఎంతో అరాచకాలు చేస్తున్నారు .వారికి కూడా ప్రజలు తగినబుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ చేకూరి జనార్దన్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి రావిళ్ళ గిరిబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్, యువ నాయకులు కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, దుర్గ సముద్రం హరిప్రసాద్, కుమార్, సురేంద్ర నాయుడు, కమలాకర్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, సాయిప్రతాప్ రెడ్డి, గోపి నాధ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి మోహిత్ రెడ్డి రూ.50 వేలు విరాళం



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 11, మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం చిగరాల చెరువులో శ్రీ మాతమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రూ. 50 వేలు విరాళంగా అందజేశారు. సోమవారం తుమ్మలగుంట లోని ఆయన నివాసం ఆలయ నిర్వాహకులకు విరాళం నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాటాడుతూ గ్రామ ప్రజల్లో ఐకమత్యాన్ని, సంస్కృతి సాంప్రదాయాలకు ఆనవాళ్లుగా ఆలయాలు నిలుస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఆలయ నిర్వహకులు మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టి గల్లు సర్పంచ్ మనోహర్, భాస్కర్ రెడ్డి, నిర్వహకులు జగన్నాథం, సురేంద్ర, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామసముద్రం, సెప్టెంబర్ 11, మనం న్యూస్: రామసముద్రం మండలం లో హట్టహాసంగా ఎంపి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ భాస్కర్ గౌడు, ఎంపీపీ కుసుమ కుమారి, సింగిల్ విండో అధ్యక్షులు కేశవ రెడ్డి, జిల్లా వైసీపీ ఎక్స్ క్యూటివ్ మెంబెర్ కొండూరు కృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ రమణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరంటపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. వైసీపీ మండలనాయకులు మాట్లాడుతూ మంచి మనసున్న ఎంపి మిథున్ రెడ్డి అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యలు ఇంకా ఉన్నత మైన పదవులు చేపట్టాలని ఆయనకు ఏడుకొండలు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. అలాగే నరసాపురం గ్రామంలో బీసీ అధ్యక్షులు తిమ్మయ్య. రమణ మరియు గ్రామస్తులుఆధ్వర్యంలో ఎంపి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగింది. ఈ కార్యక్రమంలో.గెవన్న. రవి. రమణ. ఉదయ్ శంకర్ రెడ్డి. తిప్పరాజు ఎంపీటీసీ మస్తాన్. ఉపసర్పంచ్ తపాల. మస్తాన్. భాస్కర్. శివ. అంబరీష్ విజయ రెడ్డి. ఉదయ్ తిమ్మయ్య. రమణ. కృష్ణ. చందు నారాయణ. గ్రామస్తులు ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు.

## తప్పు కేసులు పెట్టడం మానుకో.. సైకో ప్రభుత్వాన్ని తరిమికొడదాం

- టిడిపి నాయకులు హెచ్చరిక
- రోడ్డుపై నిరసన





బంగారుపాలెం సెప్టెంబర్ 11, మనం న్యూస్ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని వైసిపి సైకో ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసి రిమాండ్ కు పంపినందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునివ్వడం జరిగింది ఇందులో భాగంగా సోమవారం చిత్తూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్‌ను తన స్వగ్రామమైన తుంబపాలెం గ్రామంలో తన ఇంటివద్ద పోలీసులు హౌస్ అరెస్టు చేయగా అయన పార్టీ శ్రేణులతో కలిసి తన ఇంటి వద్ద తన ఊరిలోని రోడ్డుపై బందు పాటించి ఉన్నత పాఠశాలను, ప్రాథమిక పాఠశాలను మూయించి వేసి ఆర్టీసీ బస్సులను, వాహనాలను ఆపివేసి బందు పాటించడం జరిగినది గ్రామంలోని వీధులలో ర్యాలీగా తిరిగి ఈ వైసీపీ ప్రభుత్వం సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు అక్కస్సుతో కుట్రపూరితలను తప్పుడు కేసులపై ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కోదండ యాదవ తో పాటు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చిరంజీవి, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు, మండల రైతు ఉపాధ్యక్షులు గోవిందు, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు దామోదరం, మండల ఐ టి డి పి ఉపాధ్యక్షులు దొరబాబు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు తిలక్ యాదవ్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ మోహన్ మండల బీసీ నాయకులు నారాయణ, మోహన్, గిరి కుట్టి, పెరువాళ్లు, రెడ్డప్ప, పెద్దబ్బ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్ష వేధింపులు ఆపాలి

- ప్రభుత్వ నిర్బంధాలకు వ్యతిరేకంగా టిడిపి పార్టీ చేస్తున్న బంద్ కు సంఘీభావంగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబరు 11. మనం న్యూస్: రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్షలతో అవినీతి పేరుతో అరెస్టు చేయడము ప్రభుత్వం గురించి వ్యతిరేకంగా మాట్లాడిన నిరసన తెలిపిన వారి పైన గహ నిర్బంధనాలు. అక్రమ అరెస్టులు చేస్తూ వేదించడానికి నిరసిస్తూ టిడిపి పార్టీ చేస్తున్న బంద్ కు సంఘీభావంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ని రసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలోసిపిఐ కార్యదర్శి ఎన్. రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్. బాబా ఫకద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎస్. సుంకయ్య. కె. రాధాకష్ణ. భాస్కర్. మోటా రాముడు. సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి. ధనుంజయుడు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. హరినాథ్. లక్ష్మీదేవి. చేతి వత్తు దారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య.సిపిఐ నాయకులు భాష. నాగేశ్వర రావు. బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్ రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే 4. 1/2 సంవత్సర కాలంలో పోలీస్ యంత్రాంగానే చెప్పు చేతుల్లో పెట్టుకొని రాజకీయ కక్షలతో ప్రతిపక్ష నాయకులపై కార్యకర్తలపై భౌతికంగా దాడులు నిర్బంధాలు చేస్తూ పరిపాలన సాగించడం దుర్మార్గం అని అందులో భాగంగానే నంద్యాలకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 2021 లో స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం పేరుతో దేశంలో ఏ నాయకుని పై పెట్టని 11 సెక్షన్లతో కేసులు పెట్టి అరెస్టు చేయడం తన అరాచక అడ్డగోలు పాలనకు నిదర్శనమని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో. ఇసుకలో దోపిడీ చేస్తూ అవినీతి కి పాల్పడుతున్న తమ పార్టీ చెందిన నాయకుల పై ఏమాత్రం కేసులు పెట కుండా అనేక అవినీతిలకు పాల్పడుతున్న వారి పైన ఏ మాత్రం చట్టపరమైన చేపట్టకుండా వారిని కాపాడుతూ ఉండడం జరుగుతుందని విమర్శించారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తన తమ్ముడు అవినాష్ రెడ్డిని కాపాడుకోవడానికి బిజెపి ప్రభుత్వంతో చేతులు కలిపి రాష్ట్రానికి రావలసిన నిధులను రాబట్టుకోవడంలో వైఫల్యం చెంది రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి ఏ ముఖ్యమంత్రి చేయని అప్పులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లక్షల కోట్లు అప్పులు రాష్ట్ర ప్రజలపై రుద్ది తిరిగి 2024 లో అధికారం వచ్చేందుకు తనకు ఎవరు అడ్డు రాకుండా ఉండాలని ప్రతిపక్ష నాయకులపై నిర్బంధాలు చేపిస్తూ రాజకీయ కక్షల క్రీడా ఆడుతున్నాడని ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన వైఖరి మార్చుకొని అరాచక పాలనను స్వస్తి చెప్పాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తన తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించండి

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : జిల్లాలో చిరుధా న్యాల ఉత్పత్తులను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత రైతులను ప్రోత్స హించా రు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్ ఆవరణలో చిరుధాన్యాల విక్రయ ఉత్పత్తుల ను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జా యింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పరిశీలించారు. మి ల్లెట్ సంవత్సర సందర్భంగా జిల్లాలో చిరుధాన్యాల సాగు విస్తీ ర్ణ స్థాయిని విస్తతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రైతులను ప్రో త్సహించారు. వర్షభావ పరిస్థితుల్లో కూడా చిరుధాన్యాల ఉత్ప త్తులు బాగా వస్తాయన్నారు. డిఆర్డిఎ, రైతు సాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట ఉత్పత్తుల, తిను బండారాల స్టాళ్లను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారు లు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరో గ్యాన్ని పరిరక్షించే చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు.

## ఘనంగా జాతీయ అమరవీరుల దినోత్సవం



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 11. మనం న్యూస్:జాతీయ అమర వీరుల దినోత్సవ సందర్భంగ నంద్యాల జిల్లా అటవీ కార్యాలయం నందు అమర వీరుల సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. వారు మాట్లాడుతు అటవీ సంరక్షణ విధుల నందు ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల సేవలను గుర్తు చేసుకుంటూ, సిబ్బంది విధుల యందు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన అదేశించారు. సోమవరం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ''ఆరోగ్య సురక్ష'' కి సంబంధించిన షెడ్యూల్ ప్రణాళికను వెంటనే ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం, గ్రామాలలో క్యాంపులు ఏర్పాటు చేసినప్పుడు అవసరమైన వారికి వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 నుండి వాలంటీర్లు, ఎఎన్ఎమ్‌లు తమ పరిధిలోని గహాలను సందర్శించి ప్రజలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు, ఇంట్లో ఉన్న వారి అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి కావలసిన వైద్య సదుపాయాల వివరాలు సేకరించి యాప్‌లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ గ్రామానికి ''జగనన్న ఆరోగ్య సురక్ష '' టీం ఎపుడు వస్తారు అనే విషయాన్ని కూడా వారికి తెలియచేసి శిబిరానికి వారు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 30 వరకు క్యాంప్‌లు నిర్వహించాలని తెలిపారు. మండలంలో రెండు గ్రూప్‌లుగా చేసుకొని తహసీల్దార్ మరియు ఎంపిడిఓ గ్రామములోని ప్రజలకు దగ్గరలో అనుకూలంగా ఉన్న ప్రదేశాన్ని నిర్ణయం చేసుకొని క్యాంప్ కు కావలసిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి క్యాంపుకు నలుగురు డాక్టర్లు ఉంటారని, అందులో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారని, మరో ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లు ఉంటారన్నారు. హౌసింగ్‌కు సంబంధించి గ్రౌండింగ్ శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కల్లూరు మండలంలో మెరుగైన పురోగతి ఉంటే హాలహర్వి, చిప్పగిరి, కౌతాళం మండలాల్లో గ్రౌండింగ్ తక్కువగా అయ్యిందని, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు,



హౌసింగ్ సిబ్బంది ప్రత్యేక దష్టి సారించి గ్రౌండింగ్ శాతాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కౌతాళం, వెల్దుర్తి, ఓర్వకల్లు, ఎమ్మిగనూరు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయాల వారీగా స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి లేని ఓర్వకల్లు, నన్నూరు-1, కౌతాళం, కొసిగిలో వచ్చే వారం నాటికి జీరో స్టేజ్ కన్వర్షన్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నన్నూరు-1 లో ఎక్కువ ఇళ్లు ఉండి స్టేజ్ కన్వర్షన్‌లో పురోగతి సాధించని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఆప్షన్-1, ఆప్షన్-2, థర్డ్ పార్టీకు సంబంధించి పురోగతి సాధించని వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు మ్యాజిక్ సోక్ పిట్స్‌ను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి సెప్టెంబర్ 30 వ తేది నాటికి రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, సచివాలయం భవనల నిర్మాణాలు పూర్తి చేసి సంబంధిత అధికారులకు హ్యాండ్ ఓవర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏ విధంగా పూర్తి చేయాలని అనే దాని మీద ఒక ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్స్ కూడా ఆన్లైన్‌లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి సెప్టెంబరు 15వ తేది నాటికి పెండింగ్‌లో ఉన్న 1.39లక్షల ఫార్మ్స్ డిస్పోజల్ చేయాల్సి ఉండగా, ఏఈఆర్ఓలు ఫార్మ్స్ డిస్పోజల్స్ చేయడంలో తక్కువగా పురోగతి సాధించారని ముఖ్యంగా కర్నూలు (అర్బన్), గొనేగండ్ల, చిప్పగిరి మండలాలలో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని రేపు ఉదయం నాటికి పురోగతి సాధించకుంటే సంబంధిత తహసిల్దార్ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి పరిష్కరించిన అర్జీలకు సంబంధించి అర్జీదారుల నుంచి తీసుకునే ఈ-కెవైసి బుధవారం నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో బుధవారం/శనివారం నిర్వహించే కో ఆర్డినేషన్ సమావేశాలకు సంబంధించిన మినిట్స్ శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నాటికి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఆదోని, కర్నూలు తక్కువ పురోగతి సాధించారని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ క్రాప్ బుకింగ్ చేసిన తర్వాత విఆర్ఓల లాగిన్‌కి రాగానే వెంటనే ఈ కెవైసి చేయాలని కాని విఆర్ఓలు చాలా తక్కువ పురోగతి సాధిస్తున్నారని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత తహశిల్దార్లను అదేశించారు. పిఎం కిసాన్ కి సంబంధించి ఆన్లైన్ పోర్టల్ నందు వ్యవసాయ శాఖ అధికారులు వారి లాగిన్లో సంబంధిత దరఖాస్తులను అనర్హులు కింద పెట్టిన ప్రతి యొక్క దరఖాస్తుకి సంబందించిన నివేదికలు పంపాలని మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఆధార్ సీడింగ్, మ్యూటేషన్ పనులు కూడా సంబంధిత తహశీల్దార్‌లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా అసైన్మెంట్ రివ్యూ కమిటీ కొత్తగా గుర్తించిన అర్హులైన లబ్ధిదారుల యొక్క వివరాలను కూడా ఆన్లైన్లో ఎక్కించడంలో చాలా తక్కువ పురోగతి సాధిస్తున్నారు, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రీ సర్వేకి సంబంధించి నిర్దేశించిన గడువులోపు స్టోన్ ప్లాంటేషన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష స్టేట్ నోడల్ ఆఫీసర్ రవీంద్ర రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



పత్తికొండ సెప్టెంబర్ 11, మనం న్యూస్ : ఇల్లు లేని పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూ రు చేయాలని సోమవారం స్పందన కార్య క్రమంలో తాసిల్దార్ విష్ణు ప్రసాద్ కు పాత్రికే యులు వినతిపత్రం సమర్పించారు గత కొన్ని సంవత్సరాలుగా పత్తికొండ నియోజకవర్గంలో విలేకరులుగా పనిచేస్తున్నప్పటికీ పాత్రికేయులకు ఇంతవరకు ఇండ్ల స్థలాలు ఎక్కడ మంజూరు చేయలేదని ఇల్లు లేని పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వారు కోరారు అలాగే విలేకరుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య అందించాలని ఉచితంగా వైద్య సదుపా యం కల్పించాలని వారుకోరారు విలేకరు లు ఎటువంటి జీతభత్యాలు లేకుండా పని చేస్తున్నామని సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను వెలికితీస్తూ నిరంతరం ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తు న్నామని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అక్షర రూపంలో ప్రతి విష యాన్ని ప్రజలకు చేరవేస్తున్నామని తెలిపారు పాత్రికేయులు సమాజంలో నేటికీ కష్ట నష్టాలు ఎదుర్కొంటూ అనేక ఇబ్బందులకు గురువుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాధికారులు పాత్రికేయుల ను గుర్తించి ఇల్లు లేని వారందరికీ ఇంటి స్థ లాలు మంజూరు చేయాలని పాత్రికేయులు కోరారు ఈ కార్యక్రమంలో సూర్య విలే ఖరి మధుబాబు ఆంధ్రప్రభ విలేకరి హను మంతు విశాలాంధ్ర విలేఖరి నాగరాజు, మనం విలేఖరి, గిడ్డయ్య, న్యాయం విలేఖరి, రవిచంద్ర, ఉదయం, విలేఖరి, నూరు, ప్రజాశక్తివిలేఖరి, కొలుట్లయ్య, తాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో ద్వాదశి పూజలు



మంత్రాలయం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో సోమవారం ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో,ద్వాదశి కావడంతో శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి వేకువ జామునే విశేష పంచామతాభిషేకం, తులసి అర్చన, ఉత్సవ రాయల పాద పూజ, నిత్య నిర్మల్య అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేశారు.సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ, దిగ్విజయ రామ, జయ రామ, సంతాన గోపాలకష్ణ, నరసింహ స్వామి ప్రతిమలకు విశేష అభిషేకాలు చేసి హారతి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి స్వర్ణ కవచాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మత్తిక బందావనాన్ని స్వర్ణ పల్లకిలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను స్వర్ణ పల్లకి, గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తికి ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు భక్తులకు ఫల, పుష్ప మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకున్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు



ప్యాపిలి , సెప్టెంబర్ 11, మనం న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన ప్యాపిలిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలుగుదేశం పార్టీ మండల నాయకులను, ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నందు వారి సిబ్బందితో కలిసి ముందస్తు అరెస్టు చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బందు పిలుపులో భాగంగా మండలంలోని ప్రైవేటు పాఠశాలలు, బంద్ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి మా జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను పెట్టి పక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరికాదని,నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తూ ఉంటే మా పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరన్నారు. మా నాయకులు నారా చంద్రబాబునాయుడు కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అన్నారు . ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య,పట్టణ అధ్యక్షుడు చిన్న సుంకయ్య, గొల్ల రామ్మొమోహన్,గడ్డం అంకిరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రసాద్ రెడ్డి,చల్లా వీర,నాగేంద్ర, ప్రిన్సిపాల్ మధు,కొంగనపల్లె మధు, గండికోట పెద్ద రామాంజినేయులు, పూజారి శివ కిషోర్, కలచట్ల ప్రసాదు రామాంజనేయులు, రామచంద్రుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల్లో సానుభూతి కోసం చంద్రబాబు ఆడిన నాటకాలు

• ఇకనైనా కట్టి పెట్టాలని, చట్టానికి ఎవరూ అతీతులు కాదు

• ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబరు 11. మనం న్యూస్ : స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ చేసేందుకు నంద్యాలకు వచ్చిన సీఐడీ అధికారుల ముందు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆడిన నాటకాలు అంతా ఇంతాకావని, ఆడినాటకాలు ఇక నుండైనా కట్టిపెట్టాలని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని నిరూపితం అయ్యిందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబును అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టుకు తరలించే క్రమంలో అధికారులు చంద్రబాబును హెలికాప్టర్ ద్వారా తీసుకెళ్తామని చెప్పినా ససేమిరా అంటూ రోడ్డు మార్గంలోనే వస్తానని చంద్రబాబు పట్టుబట్టడంలో అంతర్యం గ్రహించాలని ఎమ్మెల్యే నంద్యాల వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో అన్నారు. ఇందంతా చూస్తుంటే చంద్రబాబుపై ప్రజల్లో సానుభూతి వస్తుందన్న దురుద్దేశంతో చేసిన పన్నాగం అని, అయితే ఆయన అవినీతి, అక్రమాల గురించి తెలిసిన ప్రజలు ఎక్కడా చంద్రబాబు అరెస్టు అడ్డుకొనే ప్రయత్రం చేయలేదన్నారు. సోమవారం నంద్యాల పద్మావతినగర్ వైఎస్సార్సీపీ కార్యాలయంలో శిల్పాచక్రపాణిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి చంద్రబాబు అరెస్టై హాట్ కామెంట్స్ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో సూట్ కేసు కంపెనీలను సష్టించి 371కోట్ల ప్రజాధనాన్ని దోచేశారన్నారు. ఈ కేసులో సీఐడీ అధికారులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేసేందుకు వచ్చిన సందర్భంగా ఆయన చేసిన నాటకాలు ఎంతగానో రక్తి కట్టించాయని ఎద్దేవా చేశారు. ఇలాంటి నాటకాలు ఇకనైనా కట్టిపెట్టాలని హితవు పలికారు. నాడు ఓటుకు నోటుకేసులో తప్పించుకొని దాక్కున్నాడని, అలాగే పత్తికొండలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు తనతో బస్సులో చంద్రబాబు బేరసారాలు ఆడాడని దానికి తానే సాక్ష్యం అని చెప్పారు. చంద్రబాబు రిమాండుకు నిరసనగా రాష్ట్రంలో బంద్కు పిలుపునిస్తే ఎక్కడా బంద్ జరిగిన దాఖలాలు కనిపించలేదన్నారు. అవినీతి చేస్తే బంద్లు చేయడం ఎంతవరకు సమంజనమో టీడీపీ నేతలు చెప్పాలన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో కోట్లాది రూపాయలను దోచుకొనారని, అనేక కేసుల్లో విచారణ జరుపకుండా కాలయాపన చేస్తూ న్యాయస్థానాల్లో స్టేలు తీసుకురావడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. అన్నీ కేసుల్లో విచారణ జరపాల్సిందేనని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. రానున్న రోజుల్లో వాస్తవాలు వెలికివస్తాయని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని తెలిపారు. ముఖ్యమంత్రి.. జగన్మోహన్రెడ్డి కక్షతో చంద్రబాబును అరెస్ట్ చేయించారన్న దానిలో వాస్తవం లేదని, ఆయన చేసిన అవినీతి, అక్రమాలతోనే జైలుకు వెళ్ళాడన్నది బహిరంగ రహస్యం అన్నారు. ఇక చంద్రబాబు నాయుడి పని అయిపోయిందని, అలాగే టీడీపీ నాయకుల పనికూడా అయిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త శిల్పాభువనేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు తిరుపంరెడ్డి, బుగ్గారెడ్డి, జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మోత్కూరు నాగేశ్వరరెడ్డి, ప్రవీణ్ తేజ, పుల్లయ్య, సుబ్బరామయ్య, పుల్లారెడ్డి, షభారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల ముందే విద్యార్థులతో పని చేయిస్తున్న ఉపాధ్యాయులు



జూపాడు బంగ్ల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్ ) : జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు విచిత్రమైన పనులు నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదిలో మూలన పడిఉన్న గోనె సంచులను ఇదిలించుకుంటూ సంచుల్లో విష పురుగులు ఉంటే ఎలా అంతేకాకుండా విద్యార్థులు గోనెసంచులను పట్టుకుని తల్లిదండ్రుల కళ్ళ ఎదుట చెత్తాచెదారాన్ని సంచుల్లో వేస్తూ ఉండడం చూసి తల్లిదండ్రులు అవక్కయ్యారు ఐదు ఆరు తరగతి విద్యార్థులతో పనులు చేయిస్తే వారికి విషపురుగుల నుంచి హాని జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## ఎస్సిల వర్గీకరణను అమలు చేయండి



గోనెగండ్ల, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్లలోని వైయస్సార్ సర్కిల్‌లో మాదిగల నిరసన దీక్ష లు ప్రారంభించిన ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహాదేవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ లో ఎస్సి వర్గీకరణ బిల్లును పెట్టి చట్ట బద్ధత కల్పించక పోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ఎం ఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నిరసన దీక్షలను ప్రారంభించామని బిసిలలో ఏబిసిడి వర్గీకరణ ఉన్నప్పుడు ఎస్సీ59 ఉపకులాలలో వర్గీకరణ ఎందుకు అమలు చేయకూడదని ప్రశ్నించారు. మేము గెలిచిన వంద రోజులలోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం గెలిచి పది సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు వర్గీకరణ ఊసేలేదని మాదిగల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి వర్గీకరణ గురించి పట్టించుకోక పోవడం చాలా దుర్మార్గం అనిఅన్నారు వచ్చే శీతాకాల సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని లేదంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుశ్యామేల్ రాజశేఖర్ యల్లప్ప రంగన్న పాల్గొన్నారు.

## అధికార దాహంతో ఉదయించే సూర్యున్ని అడ్డుకోలేరు

• తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బీసీ సెల్ నాయకులు మహేష్

• చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బందు విజయవంతం



నందికొట్కూరు ప్రతినిధి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : వైకాపా పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం పార్టీ అని ఉదయించే సూర్యున్ని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డుకోలేరని ఉదయించే సూర్యుడు ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు అని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం బీసీ సెల్ నేత మహేష్ నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో బంద్ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో పాక్షికంగా బంధు నిర్వహించారు. మండలాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించకుండా ముందస్తుగానే పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా పాములపాడు కొత్తపల్లి పగిడాల మిడుతూరు నందికొట్కూరు మండలాల్లో ప్రైవేటు , ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు వ్యాపార సంస్థలు పూర్తిగా బందుకు మద్దతు ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండిచారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ నాయకులు మహేష్ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలతో 74 ఏళ్ల వయసు కలిగిన, 45 ఏళ్ల రాజకీయ కురువద్ధుని వైయస్ జగన్ కరడు కట్టిన నేరస్తులు లాగా పగబట్టి మరి జైలుకు పంపారని ఇది సమంజసం కాదని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు . మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన అన్ని రోజులు తెలుగు రాష్ట్రాల అభివద్ధి ధ్యేయంగా పనిచేశారన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని పోలీసులను జడ్జీలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆయన కనుసన్నల్లో నడిపించుకుని నారా చంద్రబాబు నాయుడు జైలుకు పంపించారన్నారు తెలుగుదేశం పార్టీ 2024 లో అధికారం చేపట్టబోతుందని ఎవరిని కూడా వదిలే ప్రసక్తేలేదని హెచ్చరించారు. నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఐటీ అవద్ధికి బాబు చేసిన కషిని యువత గుర్తు చేసుకుంటూ తమ మద్దతును తెలియజేస్తున్నారన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పటేల్ సెంటర్ మీదుగా బంధు నిర్వహించేందుకు వస్తూ పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు నశించాలి అంటూ నినాదాలు చేశారు. పటేల్ సెంటర్ వద్ద వద్ద తమ అభిమాన నేతకు మద్దతుగా నినాదాలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుగని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు




హొళగుంద, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్ విధించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్టవ్యాప్తంగా బందుకు పిలుపు ఇవ్వడంతోహొళగుంద మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులను ఎస్ఐ శ్రీనివాసులు ముందస్తు అరెస్టు చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదంలతో పాటు సిబిఎన్ ఆర్మీ మోయిన్, నాయకులు గాదిలింగప్పా, తిక్క స్వామి తదితరులను ముందస్తు అరెస్టు చేసినట్లు తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందం గా బంద్ పాటించడం జరుగుతుందని, కేవలం రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు.

## టీడీపీ రాష్ట్ర బంద్‌కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



కర్నూలు సెప్టెంబర్ 11,మనం న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య శ్రీ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు కర్నూల్ పట్టణంలోని టీడీపీ వారు చేపట్టిన బంద్ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ ఎఫ్ ఎంఎస్‌పి శ్రేణులు సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. కర్నూల్ పట్టణంలో రోడ్ల దిగ్బదంలో పాల్గొన్నాము ముందుగానే టీడీపీ కార్యకర్తలను నాయకులను అరెస్ట్ చేశారు అయినప్పటికి ఎమ్మార్పిస్ శ్రేణులు వాహనాల పై పట్టణంలో ఊరేగింపు చేస్తూ పట్టణంలో బంద్‌కు సంపూర్ణముగా మద్దతు తెలియ చేస్తూ ఊరేగింపుగా మాధవ నగర్‌లో గౌరు వెంకటరెడ్డి నివాసానికి వెళ్ళి గహనిర్భందంలో ఉన్న గౌరు దంపతులకు ఎమ్మార్పిస్ శ్రేణులు సంపూర్ణమైనా మద్దతు ఇవ్వడమైనది. ఈ బంద్‌లో ఎమ్మెస్పి కో-కన్వీనర్ రాచపూడి ఆనంద్ మాదిగ, ఎమ్మార్పిస్ కల్లూరు సీనియర్ నాయకులు పాముల కుమార్ మాదిగ, కాశాపోగు సూరి మాదిగ, ఎమ్మార్పిస్ జిల్లా కన్వీనర్ ఆశపోగు పరమేష్ మాదిగ, ఎమ్మార్పిస్ కో కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్ మాదిగ, టౌన్ నాయకులు మల్లెపోగు చందు మాదిగ, నాగరాజు మాదిగ, సిద్దయ్య మాదిగ, సురేంద్ర మాదిగ, పెద్దరాయుడు మాదిగ, నాగమద్దయ్య మాదిగ, శేఖర్ మాదిగ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 15వ తేదీలోపు రైతులు పంట నమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్ కుమార్



బేతంచర్ల, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : బేతంచర్ల మనం న్యూస్ ఈ ఖరీఫ్ సీజన్లో వేసిన పంటను ఈనెల 15వ తేదీ లోపు పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు వారు మాట్లాడుతూ మండలంలో పంట సాగుచేసిన ప్రతి రైతు వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు మీరు వేసిన పంటను సాగును నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పంట బీమా పంట నష్ట పరిహారం 0 వడ్డీ పంట రుణాలు మద్దతు ధరకు పంటను అమ్ము కోవడానికి రైతులు వీటిని లబ్ధి పొందాలంటే రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు.

## నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం

- అడివప్ప గౌడ్, చెన్న బసప్ప, వెంకటపతి రాజు



కౌతాళం, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : కక్ష సాధింపు చర్యలో భాగంగా వైకాపా వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్య కూనిలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు ప్రజాదరణను ఓర్వలేక అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ తిక్కా రెడ్డి ఆధ్వర్యంలో బందుకు పిలుపును ఇవ్వడం జరిగింది. కౌతాళం మండలంలో అన్ని ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దుకాణాలు బందు చేయడం జరిగింది. ప్రజలు కూడా ఈ వికతకాండను వ్యతిరేకిస్తూ ప్రజలు కూడా స్వచ్ఛందంగా బంద్ చేసి సహకరించడం జరిగింది. వైకాపా ఎన్ని వికత చేష్టలు చేసిన అంతకు రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు ప్రజల మన్ననలు పొందుతూ రానున్న రోజుల్లో పార్టీ అధికారంలో రావడానికి కషి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కొ్రటేష్ గౌడ్, టిప్పు సుల్తాన్, రమేష్ గౌడ్, మూలంటి ఈరన్న,మంజునాథ్,రాజబాబు, రసూలు, భూత్ ఇన్చార్జీలు, ఐటిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో ఉత్సాహంగా సాగిన గ్రామీణ క్రీడలు



కోసిగి, సెప్టెంబర్ 11, (మనం న్యూస్) : కోసిగి మండలం పరిధిలోని కందుకూరు గ్రామంలో సోమవారం నాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలు ఘనంగా నిర్వహించారు.శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నాలుగో సోమవారం నాడు శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకి మెత్సవం సందర్భంగా గ్రామీణ క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా 210 కేజీల ఇసుక సంచిని, 170 కేజీల రాత్రి గుండును కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా, షాపూర్ తాలూకా, శారదా హళ్లి గ్రామానికి చెందిన మరియప్ప నాయక్ ఎత్తి మొదటి బహుమతులు గెలుచుకున్నారు.అలాగే 190 కేజీల ఇసుక సంచిని ,150 కేజీల రాతి గుండును ఎత్తి కర్ణాటక యాదగిరి జిల్లా, మదినహాల్ గ్రామ, వాసి అయిన ఎల్లలింగా ద్వితీయ బహుబతి గెలుచుకున్నారు. అలాగే పరుగు పందెంలో పెద్దతుంబలం దొడ్డయ్య మొదటి బహు మృతి గెలుపొందారు.గెలుపొందిన వారికి శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం చైర్మన్ నాగరాజు గౌడ్, గ్రామ పెద్ద బెట్టప్ప గౌడ్, ఎంపిపి లవకుశ ఈరన్న, నాడిగేని నాగరాజు, జగదీష్ స్వామి ఉరుకుంద దేవాలయం కమిటీ సభ్యులు బుల్లి నరసింహులు, మల్లికార్జున గౌడ్, కమిటీ సభ్యులు నగదు బహుమతులను విజేతలకు అందజేశారు.

# బంద్ విజయవంతం.. ప్రజలు గెలిచారు

- సైకో సియం జగన్ ఓడారు
- టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బి.టి.నాయుడు



కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారిని సి.ఐ.డి. డి.ఐ.జి. సుమారు 500 మంది పోలీసులతో కలిసి వచ్చి అరెస్టు చేయడానికి 9వ తేదీన రాత్రి 11 గంటల నుండి మరునాడు ఈ దయం 6 గంటల వరకు ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేస్తూ అరెస్టుకు రంగం సిద్ధంచేసుకోగా ఆనాటి నుండి ఈ రోజు బందు కార్యక్రమాన్ని విజయవంతం చేసే వరకు ఎన్నో ఇబ్బందులను పోలీస్ వారు సష్టించినా బెదరకుండా పార్టీ పిలుపును అందుకొని చంద్రబాబు అరెస్టును అడ్డుకోవడంలోను, అరెస్టు తర్వాత సాయింత్రం నిర్వహించిన కాగడాల ప్రదర్శన, నేటి రాష్ట్ర బంద్లో భాగంగా జిల్లా బందును విజయవంతం చేసిన పార్టీ ఇన్చార్జీలు కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డికి, కె.యి. ప్రభాకర్‌కి, కోట్ల సుజాతమ్మ కె. మీనాక్షీనా యుడు పి. తిక్కారెడ్డి, బి.వి. జయనాగేవ్వరరెడ్డి కె.యి. శ్యామ్ కుమార్ అకెపోగు ప్రభాకర్‌కు, స్థానికంగా లేకపోయినా టి.జి. భరత్ తన క్యాడర్ మొత్తాన్ని ఈ కార్యక్రమాలలో పాలుపంచుకొనేలా ఆ దేశించారనీ, వారందరికి, అలాగే పార్టీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయి నాయకులకు కార్యకర్తలకు ప్రజానీకానికి అందరికి పేరుపేరునా కతజ్ఞతలు తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు,



యం.యల్.సి. బి.టి.నాయుడుఈ సందర్భంగా వారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోడుమూరు ఇన్చార్జ్ ఆకెపోగు ప్రభాకర్‌తో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సైకో జగన్మోహన్రెడ్డి తను అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగవకాశాలు కల్పిస్తాననీ యువతను మోసగించారు. యువత పోరాటాలకు దిగితే వారిపై కేసులు పెట్టడం, పి.ఆర్.సి. ఇస్తాననీ ఉద్యోగులకు హామీ ఇచ్చి అమలు చేయక



పోవడంతో వారు పోరాటం చేసేందుకు సిద్ధపడగా వారిని అరెస్టులు చేయడం, హింసించడం వంటి వాటిని చేయించారు. అలాగే సామాన్య ప్రజానీకంపై బస్సు చార్జీలు, కరెంట్ చార్జీలు పెంచడ, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి వారిని నాదలకు గురిచేసిన జగన్‌ని నిలదీస్తూ. కర్మ మనరాష్ట్రానికి అని పోరాటానికి చంద్రబాబు పూనుకొని



ప్రజల పక్షాన పోరాడారు. అలాగే భవిష్యత్ శూన్యమైనీ నీరాశ నిస్పహలో ఉన్నటువంటి ప్రజలకు నేనున్నాననీ బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటి అంటూ ప్రజలకు మనోధైర్యాన్ని నింపేందుకు ముందుక వచ్చిన చంద్రబాబునాయుడుని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి క్షణికానందం పొందుతున్న జగన్‌కు తగిన బుద్ధి చెప్పే సమయం అసన్నమైందనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో సైకో జగన్ ను రాష్ట్ర సరిహద్దులు దాటిపోయే దాకా విశ్రమించకుండా పోరాడుతున్న చంద్రబాబుకి అండగా నిలువాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే పార్టీ శ్రేణులు కూడా అలుపెరుగని పోరాటం చేస్తున్న,దుకు ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాల సందర్భంగా ఎంతో మంది కార్తకర్తలను పోలీసులు అరెస్టు చేయడం జరిగిందనీ, అయితే వారిని కలుసుకొనేందుకు స్టేషన్లకు వెళ్లానీ ప్రయత్నం చేస్తే తెల్లవారు జామునుండి ముఖ్యనాయకులందరిని గహనిర్బంలో ఉంచారనీ, ఎమర్జెన్సీ కూడా మరిపించారనీ, అందువల్లనే వారిని కలువలేకపోయామనీ, ఇందుకు ద్వితీయ, తతీయ స్థాయి నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో షేక్షావలి, శివశంకర్నాయుడు, పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబు అరెస్టు కారణంగా డోన్ నియోజకవర్గం అంమిరెడ్డిడ పల్లెకు చెందిన గోవిందునాయుడు. హార్ట్ అట్యాక్ వచ్చిన గౌరిగొపాల్ సాస్పటల్ చికిత్సపొందుతున్నందున వారి ఆరోగ్యపరిస్థితి గురించి హాస్పటలు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, వై. నాగేవ్వరరావుయాదవ్, ఆకెపోగు ప్రభాకర్ తో పాటు వెళ్లి పరమార్షించడం జరిగింది.

## చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలి



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్11, (మనం న్యూస్) : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసి కోర్టు తీర్పు రిమాండ్ నేపథ్యంలో రాష్ట్ర టిడిపి పార్టీ బంద్ పిలుపుమేరకు ఎలాంటి ఆలోచనయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ పోలీస్ సిఐ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు జయ సూర్య, ఖాతా రమేష్ రెడ్డి, షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్ హుస్సేన్, ముర్తు జావలి,సురేంద్ర,పాణ్యం వేణు, నిమ్మకాయల రాజు, కళాకర్, బుల్లెద్దుల రాజన్న తదితరులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రిమాండ్ నేపథ్యంలో టిడిపి పార్టీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలవుతున్న పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పట్టణ ఎస్ఐ ఎన్వీ రమణ, బ్రాకెట్కూరు ఎస్ఐ ఓబులేష్ తమ సిబ్బందితో వాహన రాకపోకలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో వాహన రాకపోకలు, వ్యాపార సముదాయాలు కొనసాగాయి. ఎక్కడ టిడిపి నాయకులు రోడ్డు ఎక్కిన నిరసనలు తెలిపిన పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అరెస్టుల పరంపర కొన



సాగుతున్న నేపథ్యంలో పోలీసుల కంటపడకుండా నియోజవర్గ టిడిపి నాయకులు అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకొని మహనీయునికి పూలమాలవేసి రాజారెడ్డి రాజ్యాంగం నశించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు వెంటనే రిలీజ్ చేయాలని అంబేద్కర్ సెంటర్ సర్కిల్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని వారు ఖండించారు. నిరసన స్థలానికి పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని ఎస్సై ఓబులేష్ తన సిబ్బందితో టీడీపీ నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, సంపత్‌లను అదుపులోకి తీసుకొని తరలించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులకు, పోలీసులకు మధ్య కొంత వాగ్వాదం చోటుచేసుకుంది. పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసుల అదుపులో నాయకులు తమ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను ముక్తకంఠంతో ఖండించారు.

## శాంతియుతంగా బంద్ నిర్వహిస్తున్న టిడిపి నేతల అక్రమ అరెస్టులు

- కేఈ శ్యాం కుమార్

పత్తికొండ సెప్టెంబర్ 11, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి ప్రజా స్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి నిరసనగా చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బంద్‌లో బాగంగా టీడీపీ అ ధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాలు మేర కు పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జి కె శ్యామ్ కుమార్ పిలుపు మేరకు సోమవారం ప త్తికొండ నియోజకవర్గంలో ఉన్న అన్ని మం డల కేంద్రాలలో శాంతి యుతంగా బంద్ చేస్తున్న టిడిపి నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు ఎక్కడికక్కడే అరెస్టు చేయడం ఎం తవరకు సమంజసం అని ఆయన అన్నారు ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ శ్యాం కుమార్ ,తెలుగుదేశం నాయకులు సాంబశివారెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంతిరుపాల్,బత్తిన





వెంకట రాముడు, రామానాయుడు ,తిమ్మయ్య చౌదరి,వెంకటపతి, గురుస్వామి,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సోమల నాయక్, గుడిసె నరసింహులు, కొట్టాల రవి, బత్తిన లోకనాథ్, తదితర టిడిపి ముఖ్య నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టుల వల్ల ప్రజా చైతన్యాన్ని ఆపలేరని ప్రజలు చైతన్య వంతమయ్యారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్పడానికి సం సిద్ధమై ఉన్నారని ఇలాంటి అక్రమ అరెస్టుల వల్ల ప్రజా ఉద్యమాలను ఎంతవరకు అడ్డు కట్ట వేయలేరని ఇలాంటి అక్రమ అరెస్టులు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయించలేదని అలాంటి ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కుతుందని ఏ ఉద్యమం చేసిన ఎక్కడకక్కడ అనగదొక్కాలని ఉద్దేశంతో అక్రమ అరెస్టులు చేయడం తగదని వారు తెలిపారు టిడిపి బందు సందర్భంగా పత్తికొండ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్పి తన పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పా టు చేశారు.

## కర్నూల్ ఐటీడీపీ ఆధ్వరంలో నేషనల్ హైవే నిర్బంధం



కర్నూలు సెప్టెంబర్ 11 మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ని ఖండిస్తూ ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఐటీడీపీ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు గట్టు తిలక్ ఆధ్వరంలో ఐటీడీపీ సభ్యులు, పార్టీ నేతలతో 44. వ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి దాదాపు గంట పైన వాహనాలను నిలిపివేసి రోడ్డుపైన టైర్లకు నిప్పటించి రోడ్ పైన బయటాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ఎన్నో కేసుల్లో ఎ1గా ఉన్న ముద్దాయి జగన్ మోహన్ రెడ్డి విచ్చల విడిగా విదేశాలు పట్టుకుని తిరుగుతున్నాడు అని ప్రజల కోసం ఎన్నో అభివద్ధి చేసిన ఒక గొప్ప నాయకుడైన నారా చంద్రబాబు నాయుడు చెయ్యని తప్పుకు కక్షపూరితంగా రిమాండ్ కు పంపించడం చాలా దారుణమైన విషయం అని రాష్ట్ర రాజకీయాల్లో ఇంతకన్నా గోరమైన రోజు మరొకటి ఉండదు అని తిలక్ గట్టు ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా వైసీపీ ప్రభుత్వం అక్రమ చర్యలు అర్థం అవుతున్నాయి అని ఆయన తెలియచేసారు, నిరసన చేపడుతున్న సమయంలో స్థానిక నాల్గొవ పట్టణ పోలీసులు అక్కడికి చేరుకొని దౌర్జన్యంగా అరెస్ట్ చేసి నాల్గొవ పట్టణ స్టేషన్‌కి తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐటీడీపీ జిలా అధ్యక్షులు తిలక్ గట్టు , ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు మంద అఖిల్, ఐటీడీపీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆనంద్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు రాజు యాదవ్, సంజీవ లక్ష్మి, ఎస్సి సెల్ నాయకులు ఏసన్న, బజారన్న, రాజశేఖర్ రెడ్డి,ఐటీడీపీ కర్నూల్ సభ్యులు రఫీక్, మురళి, అజయ్ , హేమకాంత్,తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగ ప్రతిష్ట



ప్యాపిలి, సెప్టెంబర్ 11, మనం న్యూస్ : పట్టణంలో వెంగన్న బావి వద్ద అభయాంజనేయ స్వామి ఆలయం లో సోమవారం నాగవిగ్రహ ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమం ఆలయ పూజారి వీరబ్రహ్మయ్య, కమిటి సభ్యులు పరమేశ్వరయ్య, సు. దాకర్ రెడ్డి, నారాయణల ఆధ్వరంలో నిర్వహించారు. అంతకు ముందు గణపతిపూజ, పుణ్యహవాచకం, నవ గ్రహ పూజ, వాస్తుపూజలు, ప్రధాన కలశ ప్రతిష్ట, మెం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు చింతలకొండ సంకన్న పాల హరి, ఎరుకల శీను, మన్నెపు వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ప్రభుత్వ కార్యాలయాలు విద్యా సంస్థలు బంద్

- ముందస్తు అరెస్టులో టిడిపి నాయకులు



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 11, మనం న్యూస్: చంద్రబాబు నాయుడు ప్రజాదరణను ఓర్వలేక అక్రమ అరెస్టును ఖండిస్తూ,రాష్ట్ర పార్టీ ఆదేశాలతో నియోజకవర్గ ఆదేశాల మేరకు నంద్యాల టిడిపి ఇన్చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి , మంత్రి ఫరూక్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన, బంద్ నిర్వహించారు. సోమవారం నంద్యాలలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ ను నిరసిస్తూ వైయస్సార్ సర్కిల్ ఆర్టీసీ బస్టాండ్ నందు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి ఫరూఖ్ ను హౌస్ అరెస్ట్ చేశారు. కార్యకర్తలు పలుచోట్ల రాస్తారోకోలు నిర్వహించారు. అన్ని ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దుకాణాలు బందు బందు చేయించారు.ప్రజలు కూడా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ స్వచ్ఛందంగా బంద్ చేసి సహకరించారని వారు తెలిపారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న ఆకత్యాలను ప్రజలు చూస్తూ ఉన్నారని, మా నాయకులను ఎంత హింసించిన అంతకు రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు ప్రజల మన్ననలు పొందుతూ రానున్న రోజుల్లో పార్టీ అధికారంలో రావడానికి షి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పాక్‌పై భారత్ ఘన విజయం

కొలంబో: ఆసియాకప్ 2023లో టీమిండియా తన జోరును కొనసాగిస్తోంది. వరుసగా రెండో మ్యాచ్లోనూ విజయం సాధించింది. పాకిస్థాన్తో జరిగిన సూపర్ 4 మ్యాచ్లో సమష్టిగా రాణించిన టీమిండియా 229 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. వర్షం అంతరాయం కలిగించినా.. రిజర్వ్ డే సాయంతో పూర్తి మ్యాచ్ సాధ్యం కాగా.. భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. భారత టాప్-4 బ్యాటర్లు దుమ్మురేపడంతో పాకిస్థాన్ కనీస పోరాటం చేయలేకపోయింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లకు 356 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(106 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సతో 111 నాటౌట్), విరాట్ కోహ్లీ(94 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సతో 122 నాటౌట్) అజేయ సెంచరీలతో చెలరేగగా.. ఓపెనర్లు రోహిత్ శర్మ(49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సతో 56), శుభ్మన్ గిల్(52 బంతుల్లో 10 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, షాదాబ్ ఖాన్ తలో వికెట్ తీసారు. అనం తరం లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్ 32 ఓవర్లలో 8 వికెట్లకు 128 పరుగులు చేసి ఓటమికి అంగీకరించింది. నసీమ్ షా, హ్యారీస్ రౌఫ్ గాయపడటంతో బ్యాటింగ్కు రాలేదు. దాంతో భారత్ విజయం లాంఛనమైంది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(5/25) ఐదు వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించగా.. జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. భారీ లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి విల విలలాడింది. ఇమామ్ ఉల్ హక్(9), బాబర్ ఆజామ్(10), మహమ్మద్ రిజ్వాన్(2), ఫకార్ జమాన్(27), అఘా సల్మాన్(23), షాదాబ్ ఖాన్ (6), ఇఫ్తికర్ అహ్మద్(23), ఫహీమ్(4) దారుణంగా విఫల మయ్యారు.

షాహిన్ షా అఫ్రిది (7 నాటౌట్) అజేయంగా నిలవగా.. నసీమ్ షా, హ్యారీస్ రౌఫ్ బ్యాటింగ్కు రాలేదు. భారత ఇన్నింగ్స్ సందర్భంగా బౌలింగ్ చేస్తుండగా ఈ ఇద్దరూ గాయపడ్డారు. ముందస్తు చర్యల్లో భాగంగా బ్యాటింగ్ చేయలేదు. దాంతో భారత విజయం లాంఛనమైంది.

## హార్దిక్ పాండ్యా స్టన్నింగ్ డెలివరీ..



కొలంబో: టీమిండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా సంచలన బౌలింగ్తో సత్తా చాటాడు. ఆసియాకప్ 2023లో భాగంగా పాకిస్థాన్తో జరుగుతున్న మ్యాచ్లో హార్దిక్ కీలక వికెట్ తీసాడు. స్టన్నింగ్ డెలివరీతో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ను క్లీన్ బౌల్ చేశాడు. ఈ వికెట్కు బాబర్ ఆజామ్ బిత్తరపోయాడు. ఇన్నింగ్స్ 11వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ నాలుగో బంతిని స్వింగ్ చేయగా.. పంచ్ షాట్ ఆడబోయి కట్ బౌల్ అయ్యాడు. ప్రస్తుతం ఈ వికెట్కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. అంతకుముందు ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్(9)ను బుమ్రా స్లిప్ క్యాచ్గా పెవిలియన్ చేర్చాడు. దాంతో పాకిస్థాన్ 43 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. బాబర్ ఆజామ్ ఔటైన వెంటనే వర్షం రావడంతో అంపైర్లు ఆటను నిలిపేసారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లకు 356 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(106 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సతో 111 నాటౌట్), విరాట్ కోహ్లీ(94 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సతో 122 నాటౌట్) అజేయ సెంచరీలతో చెలరేగగా.. ఓపెనర్లు రోహిత్ శర్మ(49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సతో 56), శుభ్మన్ గిల్(52 బంతుల్లో 10 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్లో భారత టాప్-4 బ్యాటర్లు రాణించడం విశేషం. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, షాదాబ్ ఖాన్ తలో వికెట్ తీసారు. వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోవడంతో పాకిస్థాన్ లక్ష్యాన్ని కుదించే అవకాశం ఉంది. 26 ఓవర్ల ఆట సాధ్యమైతే 244 పరుగులు.. 24 ఓవర్లకు కుదిస్తే 230 రన్స్, 22 ఓవర్లు అయితే 216 పరుగులు, 20 ఓవర్లు అయితే 200 పరుగులు పాకిస్థాన్ చేయాల్సి ఉంది. పాకిస్థాన్ ఇన్నింగ్స్లో 11 ఓవర్లు పూర్తవ్వగా.. మరో 9 ఓవర్ల ఆట జరిగితే డక్ వర్త్ లూయిస్ ప్రకారం ఫలితం తేల్చుతారు. లేకుంటే మ్యాచ్ను రద్దు చేస్తారు. ప్రస్తుతం వర్షం ఆగిపోగా.. మైదాన సిబ్బంది గ్రౌండ్ను రెడీ చేసేందుకు శ్రమిస్తున్నారు.

# శతక్కొట్టిన రాహుల్, కోహ్లీ..

## పాక్ ముందు దిమ్మతిరిగే లక్ష్యం!



కొలంబో: ఆసియా కప్ 2023లో భాగంగా పాకిస్థాన్తో జరుగుతున్న సూపర్ 4 మ్యాచ్లో భారత బ్యాటర్లు దుమ్ము రేపారు. వరల్ బెస్ట్ పేస్ అటాక్ను సెంచరీలతో చీల్చి చెండాడారు. దాంతో పాక్ ముందు భారత్ 357 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. కేఎల్ రాహుల్(106 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సతో 111 నాటౌట్), విరాట్ కోహ్లీ(94 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సతో 122 నాటౌట్) అజేయ సెంచరీలతో చెలరేగడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 2 వికెట్లకు 356 పరుగులు చేసింది. ఈ ఇద్దరికి తోడుగా ఓపెనర్లు రోహిత్ శర్మ(49 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సతో 56), శుభ్మన్ గిల్(52 బంతుల్లో 10 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్లో భారత టాప్-4 బ్యాటర్లు రాణించడం విశేషం. రాహుల్, కోహ్లీ మూడో వికెట్కు 233 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని అందించారు.

### అదిరిపోయే ఆరంభం..

టాస్ ఓడి బ్యాటింగుకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. పాకిస్థాన్ బౌలర్లపై అటాకింగ్ గేమ్ ఆడిన ఈ జోడీ పవర్ ప్లేలో 61 పరుగులు చేసింది. అనంతరం ఇదే జోరు కొనసాగించగా.. 37 బంతుల్లో శుభ్మన్ గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ కూడా 42 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకు న్నాడు. 121 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకు పోయిన ఈ జోడీని షాదాబ్ ఖాన్ విడదీసాడు. రోహిత్ శర్మను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు.

### వర్షం ఇబ్బంది పెట్టినా..

ఆ మరుసటి ఓవర్లోనే శుభ్మన్ గిల్ను షాహిన్ అఫ్రిది ఔట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఆచితూచి ఆడారు. ఈ క్రమంలో మ్యాచ్కు వర్షం అంతరాయం కలిగించడంతో రిజర్వేకు వాయిదా వేసారు. 147/2 స్కోర్తో రిజర్వ్‌డే ఆటను కొనసాగించిన భారత్.. అదే జోరును కొనసాగించింది. ఓవ్నట్ బ్యాటర్లు కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ సూపర్బ్ బ్యాటింగ్ చేశారు. ఆరం భంలో కాస్త సమయం తీసు కున్నా.. ఆ తర్వాత చూడచక్కని షాట్లతో పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో 60 బంతుల్లో రాహుల్ హాఫ్ సెంచరీ చేయగా.. విరాట్ కోహ్లీ 55 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకు న్నాడు. అనంతరం మరింత ధాటిగా ఆడిన ఈ జోడీ పోటా పడి బౌండరీలు బాదింది.

### శతక్కొట్టిన రాహుల్, కోహ్లీ

నసీమ్ షా వేసిన 46వ ఓవర్లో క్విక్ డబుల్తో రాహుల్ 100 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సుమారు 5 నెలల తర్వాత ఆడిన తొలి మ్యాచ్లోనే రాహుల్ శతక్కొట్టి తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. తన ఆటతోనే విమర్శకుల నోరు మూయించాడు. షాహిన్ అఫ్రిది వేసిన 48వ ఓవర్లో విరాట్ కోహ్లీ క్విక్ డబుల్ తీసి వన్డేల్లో 13వేల పరుగుల మైలు రాయి అందుకున్నాడు. ఆ వెంటనే సింగిల్తో వన్డేల్లో 47వ శతకాన్ని అందుకున్నాడు. ఫహీమ్ వేసిన ఆఖరి ఓవర్లో కోహ్లీ వినూత్న షాట్తో బౌండరీ రాబట్టాడు. అయితే ఈ బంతి నోబాల్ కావడంతో ఫ్రీహిట్ లభించింది. ఈ బంతిని కూడా కోహ్లీ బౌండరీ బాదాడు. ఆఖరి బంతిని సిక్సర్గా మలిచి భారత ఇన్నింగ్స్‌ను ముగించాడు.

మనం సినిమా

manamcinema




## స్వయంభు ప్రిన్సెస్ లుక్ అదిరింది..!

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం స్వయంభు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. నిఖిల్ 20గా వస్తున్న ఈ చిత్రంలో మలయాళ భామ సంయుక్తా మీనన్ ఫీమేల్ లీడ్ రోల్లో నటిస్తోందని తెలిసిందే. ఈ బ్యూటీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేస్తూ.. సినిమా లుక్ ఒకటి షేర్ చేశారు మేకర్స్.




# అలాగే చేస్తానంటే కుదరదు

తెలుగు కథానాయిక శోభిత ధూళిపాళ తాజాగా తన సినిమాల పై మాట్లాడారు. ఇంతకీ, శోభిత ధూళిపాళ ఏం కామెంట్స్ చేసిందంటే.. 'ఒక నటి అన్నాక ఫలానా పాత్రలే చేస్తానంటే ఇండస్ట్రీలో కుదరదు. నా విషయానికి వస్తే.. నాకొచ్చిన అవకాశాల్లోంచే మంచి పాత్రల్ని ఎంచుకుంటున్నాను. ఆ పాత్రల కోసం నేను వందశాతం మనసు పెట్టి పని చేస్తున్నాను' అందుకే, నాకు నటిగా మంచి గుర్తింపు వస్తోంది అంటోంది శోభిత ధూళిపాళ. శోభిత ధూళిపాళ 'మేడ్ ఇన్ హెవెన్ 2'లో తార పాత్రతో అలరించింది. కమర్షియల్గా విజయవంతమైన దర్శకురాలు జోయా అక్తర్ 'మేడ్ ఇన్ హెవెన్ 2'లో ప్రధాన పాత్ర నాకివ్వడం ఇప్పటికీ తాను నమ్మలేకపోతున్నా అంటూ శోభిత ధూళిపాళ చెప్పుకొచ్చింది. అలాగే, ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'మూడేళ్లుగా నేను తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో భిన్నమైన పాత్రలు పోషించాను. నా పనితీరు దర్శకనిర్మాతలతో పాటు ప్రేక్షకులకు నచ్చిందనే భావిస్తున్నాను. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. నా సినీ జర్నీ ఇప్పుడు చాలా బాగుంది' అంటూ శోభిత ధూళిపాళ కామెంట్స్ చేసింది.

# ముంబైలో 'డబుల్ ఇస్మార్ట్' లేటెస్ట్ షూట్

యువ నటుడు రామ్ పోతినేని హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ యాక్షన్ తో కూడిన మాస్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మూవీ స్కంద సెప్టెంబర్ 28న గ్రాండ్‌గా పలు భాషల ఆడియన్స్ ముందుకి రానుంది. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ మూవీకి థమన్ సంగీతం అందించారు. అయితే ఇటీవల డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌తో రామ్ చేసిన ఇస్మార్ట్ శంకర్ మూవీ పెద్ద సక్సెస్ అందుకున్న విషయం తెలిసిందే. కాగా దానికి సీక్వెల్ గా ప్రస్తుతం డబుల్ ఇస్మార్ట్ మూవీ తెరకెక్కుతోంది. ఈ మూవీపై అందరిలో మంచి అంచనాలు ఉన్నాయి. పూరి కనెక్ట్స్ సంస్థపై పూరి జగన్నాథ్‌తో కలిసి ఛార్మి ఈ మూవీని నిర్మిస్తున్నారు. అయితే లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఈ మూవీకి సంబంధించి ప్రస్తుతం కీలక సన్నివేశాలను ముంబైలో గ్రాండ్‌గా చిత్రీకరిస్తోందట యూనిట్. మంచి యాక్షన్‌తో పాటు పవర్ఫుల్ మాస్ అంశాలతో పూరి జగన్నాథ్ తెరకెక్కిస్తున్న డబుల్ ఇస్మార్ట్ మూవీ 2024 సమ్మర్ కానుకగా మార్చి 8న గ్రాండ్ గా విడుదల కానుంది.




# పుష్ప - 2 రిలీజ్ డేట్ ఫిక్స్




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా సుకుమార్ దర్శకత్వంలో గ్రాండ్‌గా తెరకెక్కుతున్న లేటెస్ట్ పాన్ ఇండియన్ మూవీ పుష్ప 2 (ది రూల్). ఈ మూవీ పై అల్లు అర్జున్ ఫ్యాన్స్ తో పాటు దేశవ్యాప్తంగా అన్ని భాషల ఆడియన్స్‌లో కూడా ఎంతో భారీ అంచనాలు ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై వై. రవిశంకర్, నవీన్ ఎర్నేని ఎంతో భారీ స్థాయిలో నిర్మిస్తున్న పుష్ప 2లో ఫాహద్ ఫాసిల్ విలన్‌గా నటిస్తుండగా కీలక పాత్రల్లో జగపతిబాబు, సునీల్, అనసూయ భరద్వాజ్, అజయ్ నటిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న మూవీ ఈమూవీ యొక్క రిలీజ్ డేట్‌ని మేకర్స్ కొద్దిసేపటి క్రితం అనౌన్స్ చేసారు. కాగా పుష్ప 2 మూవీని అన్ని కార్యక్రమాలను ముగించి వచ్చే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగష్టు 15న గ్రాండ్‌గా పలు భాషల ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నట్లు అఫీషియల్ మేకర్స్ ఒక పోస్టర్ ద్వారా ప్రకటించారు. మరి పుష్ప 2 మూవీ రిలీజ్ తరువాత బాక్సాఫీస్ వద్ద ఎంతటి సెన్సేషన్‌ని సృష్టిస్తుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.